
ఆంధ్రజ్యోతి
****
ANDHRAJYOTHY
నల్లగొండ
5
బుధవారం 11 డిసెంబరు 2024



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 78

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.122	198	220
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.122	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.0 । కనిష్ఠం 22.0

ఉమ్మడి జిల్లాలో రియల్ వ్యాపారం మళ్లీ ఊపందుకుంటోంది. ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచీ కాస్త స్తబ్దుగా ఉన్న మార్కెట్‌లో ఇటీవలే కాస్త కదలిక వచ్చింది. ఇప్పుడిప్పుడే రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరుగుతోంది. హైదరాబాద్, హెచ్ఎండీఏ పరిధిలో హైడ్రా చర్యలతో అక్కడ ప్లాట్లు కొనుగోలు చేయాలంటే ఒకటికి పదిసార్లు ఆలోచిస్తున్న పెట్టుబడిదారులు, ప్రధానంగా మధ్యతరగతివర్గాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాల్లో, నగర శివార్లలో ఉండే ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రాంతాల్లో కొనుగోళ్లు చేస్తున్నారు.
- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)



- నవంబరులో పుంజుకున్న వ్యాపారం
- స్థలాల కొనుగోలుకు మొగ్గు చూపుతున్న అన్ని వర్గాలు
- సురక్షిత పెట్టుబడులనే నమ్మకంతో ఇళ్ల స్థలాల కొనుగోళ్లు
- ధర తగ్గించి విక్రయిస్తుండటమూ కారణం

రియల్ ఎస్టేట్‌లో కదలిక

ఉమ్మడి జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలైన చౌటుప్పల్, భువనగిరి, నార్కట్‌పల్లితో పాటు, మాల్, చింతపల్లి, ఉమ్మడి జిల్లాలోని పట్టణాల సమీపంలో వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తున్నారు. రీజనల్ రింగురోడ్డు వస్తుందనే స్పష్టత రావడం, హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి విస్తరణ ఉంటుందని, పారిశ్రామిక కారిడార్ ఏర్పాటవుతుందనే ప్రచారం బలపడడంతో ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల క్రయవిక్రయాలు, కొత్త వెంచర్లు ఊపందుకున్నాయి. ఇళ్ల స్థలాల ధరలు సైతం గత ఏడాది కంటే తగ్గించి విక్రయిస్తుండటంతో రియల్ వ్యాపారం పుంజుకోవడానికి

- మిగతా 6వ పేజీలో...

ఉమ్మడి జిల్లాలోని మునిసిపాలిటీలు, పట్టణాలు, జాతీయ రహదారుల వెంట ఇళ్ల స్థలాల క్రయవిక్రయాలు పెరిగాయి. మొత్తంగా గత ఏడాదితో పోలిస్తే లావాదేవీలు తక్కువగానే ఉన్నా, నవంబరు నుంచి మళ్లీ ఊపందుకోవడంతో ఇదే పరిస్థితి వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

సానుకూల పరిస్థితులతో రియల్‌కు ఊపు

కరువు నుంచి ఉపశమనం కలగడమే గాక వానాకాలంలో వ్యవసాయంలో ఆదాయం కలిసి రావడంతో మధ్యతరగతి వర్గాలు తక్కువ మొత్తంలోనైనా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారు. సమీప పట్టణాలు, సమీప ప్రాంతాల్లో వెంచర్లలో ప్లాట్లు కొనుగోలుచేస్తున్నారు. వీరితో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సైతం ఇటీవల రియల్ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారు. హైదరాబాద్ మార్కెట్ ఆశాజనకంగా లేకపోవడం, స్థలాలకు భద్రత లేకపోవడంతో జిల్లాలోనే పెట్టుబడులు సురక్షితమని భావించి ఇక్కడే కొనుగోళ్లు చేస్తున్నారు. వ్యాపారాల్లో సైతం ఆశాజనక లాభాలు వస్తుండడంతో వ్యాపారులు, చిరువ్యాపారులు సైతం రియల్ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారు. ప్రధానంగా హైదరాబాద్, హెచ్ఎండీఏ పరిధిలో హైడ్రా ఆపరేషన్‌తో అక్కడ ప్లాట్లు కొనుగోలుచేస్తే భవిష్యత్‌లో ఏ ఇబ్బంది వస్తుందోననే ఆందోళన ప్రజల్లో ఉంది. దీంతో సురక్షితమైన పెట్టుబడులకు

నవంబరులో 20వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కలిపి ఒక్క నవంబరు నెలలో 20వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. గత ఏడాది నవంబరులో కేవలం 9వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరగ్గా, ప్రభుత్వానికి రూ.26కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఈ ఏడాది నవంబరులో 20వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌తో ప్రభుత్వానికి రూ.69కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది అక్టోబరులో 10వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కాగా, రూ.29కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది అక్టోబరులో 10,500 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరగ్గా రూ.33 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు 1,43,426 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ చేయగా, రూ.412కోట్ల ఆదాయం వస్తే, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు 93,830 డాక్యుమెంట్లకు రూ.277కోట్ల ఆదాయం వచ్చింది.

ఈ ఏడాదంతా రిజిస్ట్రేషన్లలో కొంత మందగమనంగా ఏర్పడగా, అక్టోబరు చివరి వారం నుంచి తిరిగి పుంజుకుంది. నవంబరులో గత ఏడాది కంటే రెట్టింపు డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇదే ఒరవడి కొనసాగే సూచనలుండడం, మార్కెట్లో ధరలు కూడా తగ్గడంతో రానున్న నాలుగు నెలలు ఇదే ట్రెండ్ కొనసాగితే రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగనుంది.



నల్లగొండలో సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్షకులు

సమాన పనికి సమాన వేతనం

- సమగ్ర శిక్షకుల నిరధిక సమ్మె
- మూతపడిన ఎమ్మార్సీ కార్యాలయాలు

విద్యాశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. తమ సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తామని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ గత నెల 18న ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చింది. మండల, జిల్లా కేంద్రాల్లో ఈ నెల 6, 7, 9 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 10 నుంచి సమగ్ర శిక్షా ఉద్యోగులంతా నిరవధిక సమ్మెకు దిగారు.
- (ఆంధ్రజ్యోతి,మోత్కూరు)

సమగ్ర శిక్షా పథకంలో యాదాద్రి జిల్లాలో 521 మంది, సూర్యాపేట జిల్లాలో 759 మంది, నల్లగొండ జిల్లాలో 1,111 మంది, మొత్తం ఉమ్మడి జిల్లాలో 2,391 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొదట్లో సర్వశిక్షా అభియాన్‌లో, ప్రస్తుతం సమగ్ర శిక్షా పథకంలో పనిచేస్తున్న ఈ సిబ్బంది అరకొర వేతనాలతో కుటుంబాన్ని పోషించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. సుమారు 20 ఏళ్లుగా తక్కువ వేతనంతో వీరు పనిచేస్తున్నారు. రూ.1,000 వేతనంలో వీరి ఉద్యోగం మొదలైంది. ఇప్పుడు రోజంతా ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేసినా ప్రభుత్వం నెలకు రూ.19,500 మాత్రమే ఇస్తోంది. ఎప్పటికైనా రెగ్యులర్ కాకపోతుందా, జీవితాలు బాగుపడకపోతాయా అనే ఆశతో వారంతా తక్కువ వేతనమైనా ఇంతకాలం పనిచేస్తూ వస్తున్నారు. ప్రభుత్వాలు మారినా ఏళ్లుగా వారి బతుకులు మారకపోవడంతో సమగ్ర శిక్షకులు నిరవధిక సమ్మెకు దిగారు.

కార్యాలయాలు మూత

సమగ్ర శిక్షకులు నిరవధిక సమ్మె చేస్తుండటంతో ఎమ్మార్సీ కార్యాలయాలు, భవిత కేంద్రాలు మూత పడ్డాయి. కేజీబీవీల్లో విద్యాబోధన కుంటుపడింది. డాటా ఎంట్రీ పనులు నిలిచిపోయాయి. విద్యాశాఖలో జిల్లా స్థాయిలో ఏపీవోలు, సాంకేతిక నిపుణులు, సిస్టమ్ అనలిస్టులు, మండల స్థాయిలో ఎంఐఎస్‌లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మెసెంజర్లు పనిచేస్తున్నారు. స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సీఆర్‌పీలు, భవిత కేంద్రాల ఉపాధ్యాయులు, పాఠశాలల్లో ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లు, కేజీబీవీల్లో పని చేసే ఉపాధ్యాయులు, ఎస్‌వోలు, ఏఎన్ఎంలు, పీఈటీలు, అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వంటవారు, వాచ్‌మెన్‌లు, స్వీపర్లు, స్కావెంజర్లు ఇలా సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న అన్ని విభాగాల

- మిగతా 7వ పేజీలో...

రేవంత్‌రెడ్డి సీఎం అయినా నెరవేరని హామీ

రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మా సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన సీఎం పదవి చేపట్టి ఏడాది అవుతున్నా ఇచ్చిన హామీ అమలు చేలేదు. మాకు చెల్లిస్తున్న అతి తక్కువ వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నాం. ఇతర ఉద్యోగాలకు వెళ్లేందుకు వయసు పరిమితి కూడా దాటింది. ప్రభుత్వం వెంటనే స్పందించి మా ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలి. సమస్యలు పరిష్కరించాలి.



- మోహనాచారి, డాటా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు

● ఆశా కార్యకర్తల అరెస్ట్



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా వర్కర్లను జిల్లా వ్యాప్తంగా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వారిని ఉదయమే అరెస్ట్‌చేసి ఆయా స్టేషన్లకు తరలించి సాయంత్ర సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

8 ● నల్లగొండ

గుట్టలో గోవు పూజల జాడేదీ!

- గతంలో ప్రధానాలయం ఎదురుగా పూజలు
- ఆలయ పునర్నిర్మాణంతో నిలిపివేత
- తిరిగి పునరుద్ధరించాలని కోరుతున్న భక్తులు

6

ఏకకాలంలో చదువు, శిక్షణ

- ఉన్నత విద్యావిధానంలో సంస్కరణలకు యూజీసీ శ్రీకారం
- కోర్సుల్లో ప్రవేశాలకు ఏడాదికి రెండుసార్లు అవకాశం

న్యాయస్థానాలతోనే పౌరహక్కులకు రక్షణ

జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు

నల్లగొండ టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మానవ హక్కులకు భంగం కలిగినపుడు న్యాయస్థానాల ద్వారా వాటిని కాపాడుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎం.నాగరాజు అన్నారు. ప్రపంచ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం న్యాయ సేవాధికార సంస్థలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరులకు పలు హక్కులను రాజ్యాంగం కల్పించిందని, వాటిని ప్రజలు స్వేచ్ఛగా అనుభవించవచ్చన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మానవహక్కుల రక్షణకు ఐక్యరాజ్యసమితి సూచనల మేరకు అన్ని దేశాల్లో డిసెంబరు 10న మానవహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మానవ హక్కులతో పాటు అన్ని ప్రాణుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణం నుంచి గడియారం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్యామిలీ కోర్టు జడ్జి డి.దుర్గప్రసాద్, నాలుగో అదనపు జడ్జి కవిత, పోక్సో కోర్టు జడ్జి కులకర్ణి విశ్వనాథ్ దిలీప్‌రావు, సీనియర్ సివిల్ జడ్జి డీ.వీ.ఆర్.తేజోకార్తీక్, మెజిస్ట్రేట్లు శిరీష, సౌందర్య, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వెంకట్‌రెడ్డి, జి.లింగయ్యగౌడ్, న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

రోగులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

డీఎంహెచ్‌వో శ్రీనివాస్



తిరుగండ్లపల్లి ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

మర్రిగూడ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైద్య సేవల కోసం ఆస్పత్రికి వచ్చిన రోగులను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేసి గర్భిణులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో ఆహారాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీకి వచ్చే గర్భిణులకు పౌష్ఠికాహారం అందజేయాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేసా రవి, ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జి శాలిని, సిబ్బంది ఉన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్ష లకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో గ్రూప్-2 పరీక్షలకు 29,918 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, అందుకు నల్లగొండలో 59, మిర్యాలగూడ పట్టణంలో 28, మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నల్లగొండలో 21,777 మంది అభ్యర్థులు, మిర్యాలగూడలో 7,141 మంది మొత్తం 29,118 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షలు సవ్యంగా నిర్వహించేందుకు ముగ్గురు రీజనల్ కో-ఆర్డినేటర్లు, 99 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులను, 31 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, 17 మంది జాయింట్ రూట్ ఆఫీసర్లను, 244 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను కోరారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన తనిఖీ ఏర్పాట్లు చేయాలని, అభ్యర్థులు ఎవరు పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకుండా మహిళ, పురుష అభ్యర్థులను వేర్వేరుగా తనిఖీ చేయాలన్నారు. పరీక్ష నిర్వహించే 15, 16 తేదీల్లో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులను, తగినన్ని బస్సులు పెంచాలని ఆర్టీసీ అధికారులను, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైనంత మెడికల్ సిబ్బందితోపాటు, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల పరిధిలో పరిశుభ్రత ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నియమించిన ఆర్టీసీవలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలన్నారు. పరీక్షలు ఉదయం10 నుంచి మధ్యాహ్నం 12.30వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు పూటలు పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఆర్వో అమరేందర్, నల్లగొండ, మిర్యాలగూడ డీఎస్పీలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

సాగర్‌లో పనిచేయడం నా అదృష్టం

- ఎస్ఈ శ్రీధర్‌రావు
- ఘనంగా శంకుస్థాపన దినోత్సవం



శంకుస్థాపన దినోత్సవంలో మాట్లాడుతున్న ఎస్ఈ శ్రీధర్‌రావు

నాగార్జునసాగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ప్రసిద్ధి చెందిన అతి పెద్ద మానవ నిర్మిత కట్టడం నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారిగా పనిచేయడం తన అదృష్టమని ఎస్ఈ శ్రీధర్‌రావు అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పునాది రాయి వేసి మంగళవారం నాటికి 69 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శంకుస్థాపన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణానికి నాటి ప్రధాని నెహ్రూ వేసిన పైలాన్ పిల్లర్‌ను రంగు రంగుల పూలతో అలంకరించి, ఇంజనీర్లు, అధికారులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం డ్యాం నిర్మాణంలో పాలుపంచుకున్న మొదటి సీఈ మీర్‌జాఫర్ అలీ విగ్రహానికి, కార్మికుల స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పైలాన్ పిల్లర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఈ శ్రీధర్‌రావు మాట్లాడుతూ, సాగర్ ప్రాజెక్టు అధికారిగా పనిచేయడం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన ప్రాజెక్టును కాపాడుకోవల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఈఈ మల్లిఖార్జున్‌రావు మాట్లాడుతూ, ప్రస్తుత నీటి సంవత్సరంలో ప్రాజెక్టుకు అతి తక్కువ కాలంలో భారీ వరద రావడంతో తొందరగా నిండిందని, దీంతో ఆరుసార్లు ప్రాజెక్టు గేట్లు ఎత్తామన్నారు. ప్రాజెక్టు కింద ఆయకట్టుకు రెండు పంటలకు సాగు నీరు, గ్రామాలకు తాగునీటిని అందజేస్తామన్నారు. క్రస్ట్ గేట్ల ద్వారా ఈ ఏడాది 940 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేశామన్నారు.

సాగర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఇంజనీర్లు, అధికారుల సహకారంతోనే డ్యాం పర్యవేక్షణ సాధ్యమవుతోందన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్‌రావు, ఏఈలు నరసింహమూర్తి, సత్యనారాయణ, కృష్ణయ్య, ఎస్పీఎఫ్ ఆర్ఐ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ రఘుబాబు, ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలకు స్థలాన్ని కేటాయించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

తిప్పర్తి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జూనియర్ కళాశాల నిర్మాణానికి సరిపడా స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. మండల కేంద్రానికి ఐదు రోజుల క్రితం ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుకాగా, అందుకు అవసరమైన స్థలాన్ని కలెక్టర్ ఇలాత్రిపాఠి మంగళవారం పరిశీలించారు. జూనియర్ కళాశాల నిర్మాణానికి సుమారు మూడు ఎకరాల భూమి అవసరమున్నందున ఆ మేరకు స్థలం సేకరించాలని తహసీల్దార్ డి.స్వప్నను ఆదేశించారు. ఆమె వెంట మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి, ఎంపీడీవో ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహస్వామి, తదితరులు ఉన్నారు.

నేడు ఏకసభ్య కమిషన్ రాక

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ బుధవారం నల్లగొండలో బహిరంగ విచారణ నిర్వహిస్తారని కలెక్టర్ ఇలాత్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఎస్సీ కుల సంఘాల నాయకులు, ప్రజల నుంచి కలెక్టరేట్‌లో వినతులు తీసుకుంటారని తెలిపారు.

తిరుమలగిరి(సాగర్)కు పీహెచ్‌సీ మంజూరు

తిరుమలగిరి(సాగర్), డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలానికి నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిన ప్రభుత్వం తాజాగా పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఎనిమిదేళ్ల క్రితం మండలాల పునర్విభజనలో భాగంగా తిరుమలగిరి(సాగర్) మండలం నూతనంగా ఏర్పాటైంది. ఈ క్రమంలో అనుముల, పెద్దవూర, నిడమనూరు మండలాలకు చెందిన గ్రామాలను విడదీసి 15 రెవెన్యూ గ్రామాలతో మండలాన్ని ఏర్పాటు చేశారు. అయితే అప్పటి నుంచి పీహెచ్‌సీ ఏర్పాటు కాకపోవడంతో ఆయా మండలాల నుంచి నూతన మండలంలో కలిసిన ప్రజలు పాత మండలాల పీహెచ్‌సీల ద్వారానే వైద్యసేవలు పొందుతున్నారు. ఈ విషయాన్ని కొన్నేళ్లుగా ఇక్కడి ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకొచ్చి నూతనంగా పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులు చేశారు. దీంతో స్థానిక శాసనసభ్యుడు కుందూరు జైవీర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు మండలంలో రూ.1.48కోట్ల వ్యయంతో పీహెచ్‌సీని నిర్మించేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. దీనిపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



ఏకకాలంలో చదువు, శిక్షణ

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ టౌన్)

ఉన్నత విద్యావిధానంలో సంస్కరణలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) శ్రీకారంచుట్టింది. డిగ్రీ, పీజీ తదితర ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు ఏడాదికి రెండుసార్లు అవకాశమిస్తోంది. అంతేగాక సబ్జెక్టులతో ప్రమేయం లేకుండా విద్యార్థుల ఆసక్తికి తగిన కోర్సుల్లో ప్రవేశాలకు అనుమతి ఇవ్వనుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ ప్రొఫెసర్, యూజీసీ చైర్మన్ మామిడి జగదీష్‌కుమార్ ఈ మేరకు ఈ నెల 5వ తేదీన మార్గదర్శకాలను విడుదల చేశారు.

ఉన్నత విద్యకు పెట్టింది పేరైన అమెరికా విద్యావిధానం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉంది. అక్కడి గ్రాడ్యుయేషన్ కోర్సు విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా ఉంటుంది. ఉదాహరణకు రెండేళ్ల మాస్టర్స్ కోర్సును 18 నెలలో పూర్తి చేసుకోవచ్చు. అదేవిధంగా 24 నెలల కోర్సును 30 నెలలకూ పొడిగించుకోనూ వచ్చు. ఇలాగే మన దేశంలోనూ డిగ్రీ కోర్సుల కాలాన్ని పొడిగింపు లేదా తగ్గింపునకు యూజీసీ అవకాశం ఇవ్వనుంది. ఇందుకోసం యాక్సిలరేటర్ డిగ్రీ ప్రోగ్రాం(ఏడీపీ), ఎక్స్‌టెండెడ్ డిగ్రీ ప్రోగ్రాం(ఈడీపీ) విధానాలను తీసుకొస్తోంది. కోర్సు నిడివిని తగ్గింపు లేదా పొడిగింపునకు సదరు విద్యార్థి సకాలంలో నిర్ణయం తీసుకోవాలని, అయితే అందుకు సంబంధిత అధీకృత సంస్థల ఆమోదం ఉండాలని మార్గదర్శకాల్లో పేర్కొంది.

ఇంటర్న్‌షిప్‌లకు అధిక ప్రాధాన్యం..

ఇంజనీరింగ్ కోర్సుల్లో ఇంటర్న్‌షిప్‌లకు అధిక ప్రాధాన్యమివ్వాలని భావించి ఈ మేరకు చైర్మన్, ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి సూచనల మేరకు సాంకేతిక విద్యాశాఖ కసరత్తు మొదలుపెట్టి కమిటీలను ఏర్పాటుచేసింది. తరగతి బోధనను 50 శాతానికే పరిమితం చేస్తూ మిగతా 50 శాతం కాలాన్ని ఇంటర్న్‌షిప్‌లకు కేటాయించనుంది. పేరెన్నికగల సంస్థల భాగస్వామ్యంతో ఇంజనీరింగ్ కోర్సుల స్వభావాన్ని మార్చే చర్యలను విద్యావేత్తలు అభినందిస్తుండగా, వృత్తి పరమైన శిక్షణ ఐటీ కంపెనీలతో పాటు ఉత్పాదక సంస్థలు పరిశ్రమల్లో అవసరమని ఉన్నత విద్యామండలి తీసుకున్న నిర్ణయాన్ని ఐఐటీలు సమర్థిస్తున్నాయి.

సంప్రదాయ కోర్సులలోనూ..

ఇంజనీరింగ్‌తో పాటు డిగ్రీ తదితర సంప్రదాయ కోర్సులలోనూ మార్పులకు చర్యలు చేపట్టింది. డిగ్రీ కోర్సులలో కాంబినేషన్ విధానాన్ని ఇప్పటికే ప్రవేశపెట్టగా అవగాహన, నిర్వహణ లోపంతో అమలుకు నోచుకోలేదు. డిగ్రీ విద్యార్థులకు తరగతి బోధనతో పాటు ఫీల్డ్ వర్క్, ప్రాజెక్టు రిపోర్టుల తయారీ తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. ఆర్థిక, సైబర్ నేరాలకు సంబంధించిన ఈ కామర్స్ ఇంటెలిజెన్స్ కోర్సులను డిగ్రీలోని బీకామ్ అనుబంధ కోర్సుల్లో పాఠ్యాంశాలుగా చేర్చనుంది.

ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విద్యావిధానం...

ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విద్యావిధానంతో పాటు కోర్సు కోర్సుకీ దేనికదే ప్రత్యేకంగా ఉండటంతో ఆయా రాష్ట్రాల్లో, ఆయా కోర్సుల్లో చేరే విద్యార్థుల్లో గందరగోళం నెలకొంది. అయితే ఈ పరిస్థితిని అధిగమించడంతో పాటు అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు సకాలంలో ప్రవేశ పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడించాలని నిర్ణయించింది.



సకాలంలో ప్రవేశ పరీక్షల నిర్వహణ

పెరుగుతున్న సాంకేతికత, అందుకనుగుణంగా జాతీయస్థాయిలో అందుబాటులోకి వస్తున్న కొత్త కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారు. అయితే ఆయా కోర్సుల్లో అడ్మిషన్ పొందేందుకు ప్రవేశపరీక్ష రాయాల్సి ఉంటుంది. అటువంటి ప్రవేశ పరీక్షల నిర్వహణ ఆలస్యంగా జరుగుతుండటంతో విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించాల్సిన పరీక్షలు జూన్, జూలైలో నిర్వహించడం, ఫలితాలు వెల్లడించేందుకు జాప్యం జరుగుతోంది. కరోనా కష్టకాలం తరువాత ప్రవేశ పరీక్షల నిర్వహణలో మరింత జాప్యం పెరిగింది. ఇలా పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి ఆలస్యం కారణంగా ఉన్నత విద్యకెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిసందర్భాల్లో అడ్మిషన్ పొందే అవకాశాన్ని కోల్పోయామని విద్యార్థులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రవేశ పరీక్షలను సకాలంలో నిర్వహించేందుకు ఉన్నత విద్యామండలి ప్రణాళికలు రూపొందిస్తుండటాన్ని విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏప్రిల్‌లో నిర్వహిస్తేనే బెటరు!

కామన్ ఎంట్రెస్ట్ టెస్ట్(సెట్ పరీక్షలు)లను విద్యా సంవత్సరం ముగింపులోనే నిర్వహిస్తే బాగుంటుందని ఉన్నత విద్యాశాఖాధికారులు భావిస్తున్నారు. అందుకే అకడమిక్ ఇయర్ ముగింపు మాసమైన ఏప్రిల్‌లో నిర్వహించేలా షెడ్యూల్ రూపొందిస్తున్నట్లు ప్రభుత్వానికి సూచనప్రాయంగా తెలిపారు. దీంతో ఆయా సెట్ల నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల కన్వీనర్ల నియామకాలకు ఇటీవల ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఆందోళనకు గురవుతున్నారు

ఉన్నతవిద్యలో సంస్కరణలు హర్షనీయం. ప్రవేశ పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడిలో ఆలస్యం విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. టెట్, ఎంసెట్ వంటి పరీక్షల నిర్వహణ బాధ్యతను సమర్థులైన అధికారులకు అప్పగించాలి. యూనివర్సిటీలకు పాలకులను నియమించాలి.

రూపావత్ హరిప్రసాద్
విద్యార్థి నాయకుడు

తక్షణమే అమలు చేయాలి

ఉన్నతవిద్యను ఎప్పటికప్పుడు సంస్కరిస్తూనే ఉండాలి. ప్రపంచ దేశాలతో పోలిస్తే దేశం వెనుకబడి ఉంది. ప్రతిపాదనలు, నిర్ణయాలకే పరిమితం కాకుండా నూతన విద్యావిధానాలకు తక్షణమే అమల్లోకి తేవాలి.

జాజుల లింగంగౌడ్,
విద్యార్థి నాయకుడు



● ఆహ్వానించదగిన నిర్ణయాలు



ఉన్నత విద్యలో రాబోతున్న మార్పులు ఆహ్వానించదగినవిగా ఉన్నాయి. మారుతున్న కాలానికనుగుణంగా సంప్రదాయ కోర్సులతో పాటు సాంకేతిక విద్యలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది ఉన్నత విద్యామండలి. విద్యార్థుల అవసరాలు, ఆసక్తికి తగిన కోర్సులు, విధానాలు ఉన్నత విద్యను మరింత ప్రోత్సహించేవిగా ఉన్నాయి. నూతన సంస్కరణలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

తెడ్ల ధనుంజయ్
చైర్మన్, విజేత డిగ్రీ, పీజీ కాలేజీ

శతమాను బంధం

ఆ చెట్ల వయస్సు వందేళ్లకు పైనే.. కాలమానాలకు ఆ చెట్లు సాక్షీభూతాలుగా నిలుస్తున్నాయి. చల్లని నీడతో పాటు చర్చావేదికకు అవి నిలయాలుగా మారాయి. రాజకీయ, సామాజిక, కుటుంబ వ్యవహారాలతో పాటు అన్ని విషయాలు ఇక్కడ చర్చకు వస్తాయి. ఆ చెట్లే ఆ ఊర్లకు కేరాఫ్ అడ్రస్‌లుగా మారాయి. స్థానికులకే కాదు, అధికారుల సమావేశాలకు, రాజకీయ సభలకు ఆ చెట్టు నీడలే వేదికలు. సేదతీరేందుకైనా సమాచారం కోసమైనా అక్కడికి చేరుకోవాల్సిందే. ఆ చెట్లను కాపాడుకునేందుకు స్థానికులు కృషి చేస్తున్నారు.



నార్కట్‌పల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం జువ్విగూడెంలోని మర్రిచెట్టుకు వందేళ్లకు పైబడిన చరిత్ర ఉంది. ఎన్నో శుభ, అశుభకార్యాలకు ఈ చెట్టు సాక్షీభూతం. వేసవిలో చల్లని విడిదిలా, కాలక్షేపాలకు వేదికలా, చర్చావేదికకు రచ్చబండలా ఉపయోగపడుతోంది. ఊడలు విస్తరిస్తున్న ఈ చెట్టును కాపాడుకునేందుకు స్థానికులు కృషి చేస్తున్నారు.

జువ్విగూడెంలో సుమారు 150 ఏళ్ల కిందట మర్రిచెట్టును జాగీరుదారు పెన్నా సీతారామయ్యకు కుటుంబానికి చెందిన పూర్వీకులు నాటినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ చెట్టు ఇంతింతై అన్నట్లుగా సుమారు 500 మందికి పైగా కులాసాగా కూర్చునేలా విస్తరించింది. వేసవి కాలం వస్తే చాలు ఇప్పటికీ గ్రామస్తులు ఈ చెట్టు నీడనే సేద తీరుతుంటారు. స్వాతంత్ర్యానికి పూర్వం పోలీస్‌స్టేషన్లు లేని సమయంలో పంచాయితీలను ఈ మర్రిచెట్టు కిందే కూర్చుని పెద్దలు తీర్పు చెప్పేవారు.

ప్రభుత్వ సమావేశాలు కూడా..

రచ్చబండగానే కాకుండా ఈ మర్రిచెట్టు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాల నిర్వహణ, అవగాహన సమావేశాలు కూడా ఈ మర్రి చెట్టు కిందనే నిర్వహిస్తున్నారు. గ్రామస్తులందరూ ఈ చెట్టు వద్దకే చేరుతుండటంతో అధికారులు కూడా వీలైనంత వరకు ఈ చెట్టు వద్దే క్యాంపులు, రాజకీయ నాయకులు తమ ప్రచార సమావేశాలను ఏర్పాటు చేసుకుంటుంటారు.

మర్రిచెట్టుకు చారిత్రక గుర్తింపు తేవాలి



జువ్విగూడెం మర్రిచెట్టుకు చారిత్రక గుర్తింపు వచ్చేలా ప్రభుత్వం, అధికారులు చొరవచూపాలి. ఈ చెట్టు గ్రామానికో ఆకర్షణగా, ప్రత్యేకతగా నిలిచింది. ఈ విశాలమైన మర్రిచెట్టు కేవలం మనుషులకే కాకుండా పశు పక్షాదులకు ఆలవాలమై జీవ వైవిధ్యానికి దోహదపడుతోంది. ప్రతీ గ్రామంలో ఇలాంటి చెట్లను పెంచేందుకు ప్రజలు ఆసక్తి కనబర్చాలి.

బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు



● ఆదరణ తగ్గని 'వీరవెల్లి' రచ్చబండ

భువనగిరి రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వీరవెల్లి గ్రామ ముఖ్యకూడలిలో ఉన్న రచ్చబండకు నేటికీ ఆదరణ తగ్గలేదు. దాదాపు 100 ఏళ్ల కిందట ఏర్పడిన రచ్చబండ గ్రామానికి కేంద్ర బిందువు. ముఖ్యకూడలిలోని ఈ రచ్చబండ ఓ వైపు వీరవెల్లి నుంచి ముస్త్యాలపల్లికి మరో వైపు వీరవెల్లి నుంచి చందుపట్ల, ఇంకో వైపు వీరవెల్లి నుంచి వలిగొండ మండలం పులిగిల్లకు వెళ్లే ప్రధాన రహదారుల మధ్యలో వేపచెట్టు నీడలో ఉంటుంది. దీంతో నిత్యం ఈ వేదిక వద్ద రద్దీతో పాటు వివిధపార్టీల ప్రచారాలకు వేదికగా మారింది. అదేవిధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించి సమాచారం చేరవేసేందుకు ఈ రచ్చబండ వద్దనే అధికారులు సమావేశం నిర్వహిస్తుంటారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం నుంచి రాత్రి వేళ తమ తీరిక సమయంలో ఈ రచ్చబండ వద్ద పదుల సంఖ్యలో గ్రామస్తులు గుమిగూడి ఇతర ప్రాంతాల్లో, గ్రామంలో జరుగుతున్న అనేక సంఘటనలపై ఒకరి నుంచి ఒకరు తెలుసుకుంటారు. ఎవరికైనా ఏ విషయమైనా తెలియాలంటే వారు రచ్చబండ వద్దకు రావాల్సిందే.

ఇక్కడ ఎన్నో విషయాలు తెలుస్తాయి



నా వయస్సు 76 ఏళ్లు. దాదాపు 50 ఏళ్ల నుంచి తీరిక సమయంలో రచ్చబండ వద్దకు వస్తుంటా. నాతో పాటు మరికొందరు తీరిక సమయాల్లో ఈ రచ్చబండ వద్దే మాట్లాడుకుంటాం. పరిసర ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు, రాజకీయ విషయాలు చర్చించుకుంటాం. ఒకరి కష్టసుఖాలు ఒకరం తెలుసుకుంటాం. ఈ రచ్చబండ నా తండ్రి కాలం నుంచే ఏర్పాటైంది.

గజరాజు గోపాల్, వీరవెల్లి గ్రామస్థుడు

జల్సా డబ్బుల కోసం గంజాయి దందా



విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట క్రైం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జల్సాల కోసం గంజాయిని విక్రయిస్తున్న యువకుడిని సూర్యాపేట జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి కిలోన్నర గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను సూర్యాపేట డీఎస్పీ జీ రవి సూర్యాపేట టౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట మండలం తాళ్లఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ హరిక్రిష్ణ, సూర్యాపేటకు చెందిన పాలబిందెల సిద్ధు, అనోజ్ స్నేహితులు. అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన శివ, ఆనంద్ కూడా వీరికి స్నేహితులు. కాగా వీరందరూ కలిసి కొంతకాలంగా సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో బైక్‌లపై విశాఖపట్నం సమీపంలోని సీలేరు ప్రాంతానికి వెళ్లి అక్కడి వ్యక్తుల నుంచి గంజాయిని కొనుగోలు చేసి సూర్యాపేట, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. దానిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అందులో భాగంగా ఈ నెల 4వ తేదీన హరిక్రిష్ణ, శివ, ఆనంద్, సిద్ధు, అనోజ్‌లు బైక్‌పై వెళ్లి సీలేరులో కిలో గంజాయిని రూ.2500ల చొప్పున 10 కిలోలు కొనుగోలు చేశారు. ఆ గంజాయితో ఈ నెల 8వ తేదీన సూర్యాపేటకు చేరుకున్నారు. అందులో నుంచి హైదరాబాద్‌కు చెందిన శివ, ఆనంద్‌లు నాలుగు కిలోలు, హరిక్రిష్ణ కిలోన్నర గంజాయి తీసుకున్నారు. మిగిలిన నాలుగున్నర కిలోల గంజాయిని సిద్ధు, అనోజ్‌లు కలిపి తీసుకుని వారి నివాసాలకు వెళ్లిపోయారు. ఆ తర్వాత హరిక్రిష్ణ తన వద్ద ఉన్న కిలోన్నర గంజాయిని ఖమ్మం తీసుకెళ్లి విక్రయించాలని భావించాడు. అందులో భాగంగా ఈ నెల 9వ తేదీన మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి బైక్‌పై గంజాయితో బయలుదేరాడు. ఆ సమయంలో సూర్యాపేటలోని భీమారం రోడ్డులో పోలీసులు వాహన తనిఖీ చేస్తున్నారు. హరిక్రిష్ణ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు పట్టుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో సీలేరు నుంచి మిత్రులతో కలిసి గంజాయిని తెచ్చి విక్రయిస్తున్నట్లు తెలిపాడు. దీంతో హరిక్రిష్ణతో పాటు సిద్ధు, అనోజ్, ఆనంద్, శివలపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రస్తుతానికి హరిక్రిష్ణను మాత్రమే కోర్టుకు రిమాండ్‌కు పంపుతున్నామని మిగిలిన నేరస్తులను త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ వెల్లడించారు. సమావేశంలో సూర్యాపేట సీఐ వీరరాఘవులు, ఎస్‌ఐలు సైదులు, ఏడుకొండల్, సిబ్బంది గ్రొర్ల క్రిష్ణయ్య, గోదేశి కర్ణాకర్, శివ, బజార్, అభిషేక్, లక్ష్మీనారాయణ, చీకూరి మధు ఉన్నారు.

చిట్యాలలో ఇరువురి అరెస్ట్

చిట్యాల, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చిట్యాలలో ఈ నెల 4న దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం చిట్యాల పోలీస్ స్టేషన్‌లో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 4న చేపూరి ప్రేమలత ఇంట్లో ఒంటరిగా ఉండగా జల్సాలకు అలవాటు పడిన చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన మేడి సంతోష్‌కుమార్, బర్రె శ్రీనులు ఇంట్లోకి చొరబడి ఆమె ముఖంపై పెప్పర్ స్ప్రే కొట్టడంతో పాటు పిడిగుద్దులు గుప్పించారు. మెడ మీద ఉన్న ఐదు తులాల పుస్తెల తాడును లాక్కుని పారిపోయారు. దొంగతనం కోసం వారు రెండు రోజులపాటు రెక్కీ కూడా నిర్వహించారు. మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు చిట్యాలలో వారిని అరెస్ట్ చేసి బంగారంతో పాటు రెండు బైక్‌లు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వారిని రిమాండ్‌కు తరలించనున్నట్లు సీఐ తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నాగరాజు

చోరీ చేసిన ఆటోను వదిలి మరో ఆటో చోరీ

భువనగిరి రూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : చోరీ చేసిన ఆటోను తీసుకెళ్తూ డీజిల్ అయిపోవడంతో సమీపంలోని మరో ఆటోను చోరీ చేసిన సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం రాయిగిరిలో మంగళవారం జరిగింది. భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగాం జిల్లా కేంద్రానికి చెందిన ఓ నిందితుడు ఆటోను అపహరించుకుని వస్తూ మార్గమధ్యలోని భువనగిరి మండలం రాయిగిరి వద్దకు వచ్చాడు. పెట్రోల్ అయిపోవడంతో నిలిచిపోయింది. దీంతో అక్కడే ఆటోను వదిలి సమీపంలో నిలిపి ఉన్న రాయిగిరికి చెందిన దంతూరి భాస్కర్ ఆటో టీఎస్ 30టీ 7327ను అపహరించుకునిపోయాడు. కాగా దంతూరి భాస్కర్ మంగళవారం తెల్లవారుజామున నిద్రలేచి చూడగా అతడి కనబడలేదు. దీంతో చుట్టుపక్కల వెతుకుతుండగా సమీపంలో ఓ ఆటో కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి నిందితుడు అక్కడ వదిలివేసి ఉన్న ఏపీ36 డబ్ల్యూ 4626 నెంబరు గల ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తీసుకవెళ్లి ఆటో నెంబర్ ఆధారంగా వివరాలు సేకరించగా జనగాం పోలీస్ స్టేషన్‌లో సోమవారం రాత్రి ఆటో చోరీ జరిగినట్లు కేసు నమోదైందని రూరల్ ఎస్‌హెచ్‌వో సంతోష్‌కుమార్ తెలిపారు. బాధితుడు భాస్కర్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రియల్ ఎస్టేట్‌లో కదలిక

(5వ పేజీ తరువాయి)

కారణంగా తెలుస్తోంది. కీలకమైన వ్యాపార, వాణిజ్య కేంద్రాలుగా ఉన్న మిర్యాలగూడ, నల్లగొండ, కోదాడ, సూర్యాపేట, భువనగిరి, చౌటుప్పల్ వంటి పట్టణాలతో పాటు రాజధానికి సమీపంలో ఉన్న పోచంపల్లి, మాల్ వంటి చోట్ల, మరోవైపు జాతీయ రహదారుల వెంట ఇళ్ల స్థలాల ధరలు తగ్గించి రియల్టర్లు విక్రయాలు చేస్తున్నారు. కీలకమైన పట్టణాల సమీపంలో వెంచర్లలో సైతం గత రెండేళ్ల కంటే 40 నుంచి 25శాతం వరకు ధర తగ్గించి విక్రయిస్తున్నారు. దీంతో రియల్ వ్యాపారం పెరిగింది. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది నవంబరు నుంచి రియల్ వ్యాపారానికి పూర్తిసానుకూల వాతావరణం ఉండడంతో ఆ మేరకు క్రయ, విక్రయాలు పెరిగాయి.

ఇటీవలే రిజిస్ట్రేషన్లు పుంజుకున్నాయి

ఇటీవల కొంతమేరకు రిజిస్ట్రేషన్లు పుంజుకున్నాయి.కొన్నినెలలుగా స్తబ్ధత ఉన్న విషయం వాస్తవమే. నవంబరు నుంచి రిజిస్ట్రేషన్లు పెరగడాన్ని చూస్తే ఈ నెలాఖరుతో పాటు, వచ్చే ఏడాది మార్చి వరకు ఇదే ఒరవడి ఉంటుందని అంచనా వేస్తున్నాం. డాక్యుమెంట్లు సరిగా ఉంటే రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

హెచ్.రవి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి రిజిస్ట్రార్

ఇద్దరు మైనర్ దొంగల అరెస్ట్

ఆలేరు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి) : ఆటోలు చోరీ చేస్తున్న ఇద్దరు మైనర్లను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఎస్‌ఐ రజినికర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆలేరులో వాహన తనిఖీ సమయంలో ఆటోలో ఇద్దరు మైనర్లు కనిపించారు. అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో స్టేషన్‌కు తరలించి విచారించారు. విచారణలో ఆటోను దొంగలించినట్లు మైనర్లు తెలిపారు. అదేవిధంగా ఆలేరులో 2, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో ఒక ఆటోను దొంగలించి కోదాడలో విక్రయించినట్లు తెలిపారు. వారిచ్చిన సమాచారంతో ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. గతంలోనూ చోరీలు చేసి కారాగారం అనుభవించినట్లు ఎస్‌ఐ తెలిపారు. మెజిస్ట్రేట్ వారిని నల్లగొండ జిల్లా బాలకారాగారానికి తరలించినట్లు ఎస్‌ఐ రజినికర్ తెలిపారు. ఇరువురు మైనర్లు హైదరాబాద్‌కు చెందిన వారిగా ఎస్‌ఐ తెలిపారు. మైనర్ దొంగలను పట్టుకున్న హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, మహేస్‌లను ఏసీపీ, సీఐలు అభినందించారు.

ఆర్టీసీ డ్రైవర్ సలీంపాషాకు కన్నీటివీడ్కోలు

చౌటుప్పల్ టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో ప్రమాదానికి గురై ప్రాణాలను కోల్పోయిన నల్లగొండ ఆర్టీసీ డిపో బస్ డ్రైవర్ సలీంపాషా భౌతిక కాయానికి మంగళవారం నల్లగొండలో బంధువులు, కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు కన్నీటి వీడ్కోలు పలికారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో డ్రైవర్ సలీమ్‌పాషా అక్కడికక్కడే మృతి చెందాడు. సలీంపాషా మృతదేహానికి మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన సలీంపాషాకు 25 ఏళ్ల క్రితం నల్లగొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ ఉద్యోగం వచ్చింది. నిత్యం పంతంగి గ్రామానికి వచ్చి వెళ్లే బదులు అక్కడే ఉంటే బాగుంటుందని నల్లగొండకు వెళ్లి అక్కడే ఉంటున్నాడు. విధి నిర్వహణలో ఉత్తమసేవలకు అవార్డులను సైతం అందుకున్నాడు. అంకితభావంతో పనిచేసే సలీంపాషా మృతి ఆర్టీసీ ఉద్యోగులు, కుటుంబసభ్యులకు తీరని లోటుగా మారింది. సలీంపాషాకు భార్య జకీరాబేగం, కుమారులు ముషారఫ్ అలీ, అఫ్రాత్‌అలీ, కుమార్తె నసీరాబేగం ఉన్నారు. ముగ్గురు పిల్లలు డిగ్రీ చదువుచున్నారు.



సలీంపాషా(ఫైల్), ఆయన కుమారులు ముషారఫ్ అలీ, అఫ్రాత్‌అలీ

మంత్రి వెంకట్‌రెడ్డి ఆదుకోవాలి

తమ కుటుంబాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్టీసీ ఎండీ సజ్జన్నార్‌లు ఆదుకోవాలని సలీంపాషా కుమారులు ముషారఫ్ అలీ, అఫ్రాత్ అలీలు కోరారు. తాము జీవితంలో నిలదొక్కుకోకముందే తండ్రి చనిపోవడంతో దిక్కులేని వారం అయ్యామని వారు విలపించారు.

కుటుంబాన్ని ఆదుకుంటామని అధికారుల హామీ

నల్లగొండ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ డ్రైవర్ సలీంపాషాకు నల్లగొండ జిల్లా కేంద్రంలో సిబ్బంది కన్నీటివీడ్కోలు పలికారు. మునుగోడు రోడ్డులోని ఖబరస్తాన్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా బంధువులు, ముస్లిం మతపెద్దలు, సహచర ఆర్టీసీఉద్యోగులు, అధికారులు, కార్మికులు, ఆర్టీసీ సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. అంతకు ముందు హైదర్‌ఖాన్‌గూడలోని సయ్యద్ సలీంపాషా నివాసానికి వెళ్లిన ఆర్టీసీ ఆర్ఎం జాన్‌రెడ్డితో పాటు నల్లగొండ డిపో మేనేజర్ శ్రీనాథులు కుటుంబసభ్యులను పరామర్శించారు. సలీంపాషా కుటుంబాన్ని సంస్థపరంగా ఆదుకుంటామని, బీమాతో పాటు ఆర్టీసీ నుంచి వచ్చే ప్రయోజనాలను అందిస్తామని, కారుణ్య నియామకం కింద కుటుంబంలోని ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. సలీం కుటుంబసభ్యులను పరామర్శించిన వారిలో టీఎంయూ రాష్ట్ర కార్యదర్శి నరేందర్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాసాని వెంకటయ్య, డివిజన్ కార్యదర్శి ఎస్.ఆర్.సి.రాజుతో పాటు ఈఎస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గోవు పూజల జాడేదీ!

భువనగిరి అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): విశ్వక్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ప్రాచీనకాలం నుంచి పలు అర్జిత సేవలను దేవస్థానం అందుబాటులోకి తెచ్చింది. ఇందులోని గోవు పూజలు ప్రస్తుతం అవి కనుమరుగయ్యాయి. గత ప్రభుత్వం ఆలయ పునర్నిర్మాణ సమయంలో తెప్పోత్సవానికి కోనేరు, దుకాణ సముదాయాలు మినహా లక్ష్మీపుష్కరిణీ, కల్యాణ కట్ట, అన్నదాన సత్రం, ఆర్టీసీ బస్టాండ్ కొండకిందకు తరలించింది. అయితే గోపూజ మాత్రం ఆలయ పునర్నిర్మాణం తర్వాత అందుబాటులోకి తేలేదు. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత పాతఆచారాలనను ఒక్కొక్కటిగా అమల్లోకి తెస్తున్నా గోవు పూజలను మాత్రం విస్మరించింది.

రూ.50 రుసుంతో

గతంలో గోవు పూజ ప్రధానాలయం ఎదురుగా స్తంభం వద్ద నిర్వహించేవారు. పాతగోశాల నుంచి తరలించిన గోవును భక్తులు రూ.50 రుసుం చెల్లించి మొక్కులు తీర్చుకునేవారు. ఎవరైనా గోవును సమర్పిస్తే పాతగోశాలకు తరలించేవారు. ఆ తర్వాత కాలంలో శివాలయం ఈశాన్య దిశలో గోశాల ఏర్పాటు చేసి ఒక ఉద్యోగిని నియమించి రెండు, మూడు గోవులను ఏర్పాటుచేశారు. కొండకింద నుంచి తెచ్చిన గడ్డితో భక్తులు మొక్కులు సమర్పించేవారు. హిందూ సనాతన ధర్మం ప్రకారం సకల దేవతామూర్తులు గోవులోనే ఉంటారని భక్తుల విశ్వాసం. ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఈ గోవు పూజలను విస్మరించడం సరైంది కాదని భక్తులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా పునరుద్ధరించాలని భక్తులు కోరుతున్నారు.



గోశాలలో గోపూజలు నిర్వహిస్తున్న ఈవో భాస్కర్‌రావు(ఫైల్)

ఇదిలా ఉండగా గతంలో శివాలయంలో కోడే మొక్కు పూజలు నిర్వహించేవారు. ఇందుకు రూ.300 చెల్లించేవారు. అయితే కోడే మొక్కులు నిలిపివేయడంతో భక్తులు నిరాశ చెందుతున్నారు.

గోశాల నిర్వహణకు ప్రతిపాదనలు పంపాం

గోవు పూజలు నిర్వహణ పునరుద్ధరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి క్షేత్రాన్ని సందర్శించినప్పుడు సమీక్షలో గోవు పూజల ప్రస్తావన కూడా వచ్చింది. ఒకే గోవును ఎక్కువ సమయం ఒకే చోట నిలపలేము, కనుక ట్రస్టు ద్వారా ఏడాదికాలం పాటు గోవులను పెంచేందుకు అయ్యే ఖర్చును రుసుం రూపంలో సేకరించాల్సి ఉంది. గోశాలలో ఇద్దరు పూజారులకు ఏర్పరచి భక్తుడి కోరిక మేరకు ఏడాదిలో ఐదు రోజుల పాటు పూజలు జరిపించేందుకు అవకాశం కల్పిస్తాం.

ఈవో ఏ. భాస్కర్‌రావు, యాదగిరిగుట్ట దేవస్థానం

క్షేత్రపాలకుడికి శాస్త్రోక్తంగా ఆకుపూజ

భువనగిరి అర్బన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహుడి సన్నిధిలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి నాగవల్లీ దళార్చనలు, స్వామిఅమ్మవార్లకు నిత్యపూజలు శాస్త్రోక్తంగా కొనసాగాయి. కొండపైన విష్ణుపుష్కరిణి చెంత ఆంజనేయస్వామిని వేదమంత్రాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. ప్రధానాలయంలో స్వయంభువులను సుప్రభాతసేవతో మేల్కొలిపి నిజాభిషేకం, నిత్యార్చనలు ముఖమండపంలో సుదర్శన నారసింహ హోమం, నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలను నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో ఆంజనేయస్వామిని ఆరాధిస్తూ నిత్య పూజలు అర్చకులు శాస్త్రోక్తంగా చేపట్టారు. శివాలయంలో శ్రీపర్వతవర్ధిని సమేతా రామలింగేశ్వరస్వామికి ముఖ మండపంలో స్ఫటిక మూర్తులకు నిత్య పూజలు, నిత్య రుద్రహవనం కొనసాగాయి. వివిధ విభాగాల ఆలయ ఖజానాకు రూ.21,76,201 ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు. బుధవారం గిరిప్రదక్షిణకు అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఈవో భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. ఉదయం 6గంటలకు ప్రదక్షిణ ప్రారంభం అవుతుందని, ఉదయం 7గంటల నుంచి 8.45గంటల వరకు ప్రత్యేక దర్శన అవకాశం, స్వామివారి లడ్డూ ప్రసాదాలు ఉచితంగా అందజేస్తున్నట్లు ఈవో తెలిపారు.



ఆంజనేయస్వామికి హారతి ఇస్తున్న అర్చకుడు

మార్పు మంచిదే..

మారుమూల ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలకు రెగ్యులర్ ఉపాధ్యాయులు గైర్హాజరవుతూ వారి స్థానంలో నకిలీ ఉపాధ్యాయులతో పనులు కానిస్తున్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదు. స్కూల్ నిర్వాహణ బాధ్యతలో నకిలీ ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చూపుతున్నారు. అంతేకాక విద్యార్థి దశ నుంచే పిల్లలకు విధుల నిర్వాహణపై తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఫొటోలను విధిగా ప్రదర్శించాలని విద్యా శాఖ జారీ చేసిన ఉత్తర్వులు సరైనవేనని పలువురు పేర్కొంటున్నారు.

● (ఆంధ్రజ్యోతి, భువనగిరి టౌన్)

పాత జీవోనే



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఫొటోలను ప్రదర్శించాలనే జీవో గతం నుంచే ఉన్నది. కానీ అమలు పర్చడంలోనే వెనుకబడింది. దీంతో ప్రభుత్వం మరోమారు తాజాగా జారీ చేసిన ఫొటోల జీవో సరైన నిర్ణయం. ప్రభుత్వ నిర్ణయంతో ఉపాధ్యాయులందరూ పాఠశాలలకు హాజరవుతారు. సక్రమంగా విధులు నిర్వహిస్తారు. జీవోను కఠినంగా అమలు చేయాలి.

● ఎన్. లక్ష్మీనర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి, యూటీఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా.

బయోమెట్రిక్ కూడా అమలు చేయాలి



మారుమూల ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయులు తరుచూ గైర్హాజరవుతుంటారు. మరికొన్ని పాఠశాలల్లో నకిలీ ఉపాధ్యాయులతో పనులు చక్కబెడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోతో అసలు ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలలకు వస్తారు. విద్యార్థులకు అమలు చేస్తున్న ఫేస్ రికగ్నిజేషన్ విధానాన్ని ఉపాధ్యాయులకు కూడా అమలు చేయాలి. లేదా రెండు పూటలా బయోమెట్రిక్ విధానాన్ని తీసుకురావాలి.

● బానోతు జయేందర్ నాయక్, మోతీరాంతండా.

విద్యార్థులకు మేలు



ప్రభుత్వ నిర్ణయంతో పిల్లలకు మేలు జరుగుతుంది. అసలైన ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలలకు వస్తారు. పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో నకిలీ ఉపాధ్యాయుల ఉదాంతాలు లేనప్పటికీ తండాలు, మారుమూల ప్రాంతాల్లో గతం నుంచి నేటి వరకు కొనసాగుతున్నవి. దీంతోనే అక్కడి పాఠశాలలు మూతపడే పరిస్థితి నెలకొంటున్నది. ప్రభుత్వం నిర్ణయంతో ఉపాధ్యాయుల్లో భయం, బాధ్యత పెరిగి సక్రమంగా పాఠశాలలకు వస్తారు. ఇష్టం లేని వారు సెలవు లేదా రాజీనామా చేసి వెళ్తారు.

● కోళ్ల రేణుక, భువనగిరి.

భూమి పంచినా కనికరం చూపలేదు

● కన్న కొడుకు అన్నం పెట్టడంలేదు ● న్యాయం చేయాలని తల్లి వేడుకోలు

దేవరకొండ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కష్టార్జితంగా సంపాదించిన భూమి పంచినా తనపై కుమారుడు కనికరం చూపడం లేదని ఓ తల్లి కన్నీటి పర్యంతమైంది. వృద్ధాప్యంతో బాధపడుతున్న తనను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. బాగోగులు చూడకుండా తనను ఇబ్బందులకు గురిచేస్తున్న తన కుమారుడు, మనుమడిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆశ్రయించింది. నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలం వద్దిపట్లకు చెందిన పగిళ్ల లక్ష్మమ్మ(72) దేవరకొండ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేసింది. వద్దిపట్లకు చెందిన పగిళ్ల వెంకటయ్య, లక్ష్మమ్మ గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవించేవారు. వారికి కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అందరికీ వివాహాలు చేశారు. వెంకటయ్య మూడేళ్ల క్రితం మృతిచెందాడు. వారికున్న ఏడు ఎకరాల భూమిని కుమారుడు శ్రీను, మనుమడు సత్యం పేరున రిజిస్ట్రేషన్ చేశారు. ఏడు ఎకరాల భూమి పంచిన తర్వాత తల్లి బాగోగులు పట్టించుకోవడం మానేశాడు. అన్నం పెట్టకుండా కుమారుడు, మనుమడు కలిసి ఇబ్బందులు పెడుతున్నారని, కోడలు జయమ్మ కూడా దుర్భషలాడి ఇబ్బందులకు గురిచేస్తుందని లక్ష్మమ్మ ఆర్డీవో ఎదుట బోరున విలపించింది. న్యాయం చేయాలని వేడుకుంది. లక్ష్మమ్మ కుమారుడు శ్రీనుకు నోటీసులు పంపించి కార్యాలయానికి పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తానని ఆర్డీవో రమణారెడ్డి వృద్ధురాలికి హామీ ఇచ్చారు. న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు.



ఆర్డీవో రమణారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పగిళ్ల లక్ష్మమ్మ

సమాన పనికి సమాన వేతనం



యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరులో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెతో మూత పడిన ఎమ్మార్సీ కార్యాలయం

(5వ పేజీ తరువాయి)

కాంట్రాక్ట్ ఉద్యోగులు సమ్మెబాట పట్టారు.

డిమాండ్లు ఇవే..

ఏళ్లుగా పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్షా ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అప్పటి వరకు కనీసం పేస్కేలు ఇవ్వాలని, ప్రతీ ఉద్యోగికి రూ.20లక్షల జీవిత బీమా, రూ.10లక్షల ఆరోగ్యబీమా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగ విరమణ ప్రయోజనాల కింద రూ.25లక్షలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో వెయిటేజ్ ఇవ్వాలని, పీటీఐలకు 12నెలల వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

మహిళల రక్షణలో ప్రభుత్వం విఫలం

నల్లగొండరూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల హక్కులపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రభావతి మాట్లాడుతూ రోజు రోజుకు జీవించే హక్కు ప్రమాదంలో పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం నిరంతరం హక్కులను హరించి వేస్తోందని ఆరోపించారు. ఉత్తర భారతదేశంలో మహిళపై అత్యాచారాలు తీవ్రమయ్యాయని, వీటిపై మోదీ ప్రభుత్వం ఏనాడు నోరు మెదపడం లేదని అన్నారు. ఆదివాసీ గిరిజన మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని వారికి ప్రత్యేకమైన రక్షణ కల్పించాలని కోరారు. మహిళల కోసం రూపొందించిన చట్టాలను అమలుచేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో ఐ ద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాధ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, ఉమ పాల్గొన్నారు.



నల్లగొండలో నినాదాలు చేస్తున్న మహిళలు

మహిళలపై హింసను వ్యతిరేకించాలి : డాక్టర్ ప్రమీల

భువనగిరి గంజ్: ఆధునిక సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా మహిళల్లో చైతన్యం కావాలని సార్ప్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీల అన్నారు. మానవ హక్కుల దినోత్సవంగా సందర్భంగా భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని అన్నారు. పనిచేసే చోట తమపై జరుగుతున్న హింసను గుర్తించి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ పారాలీగల్ వలంటీర్లు మల్లేశం, శ్రీశైలం, డిఫెన్స్ కౌన్సిలర్ శంకర్, విశ్రాంత తహసీల్దార్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, సఖి కేంద్రం నిర్వాహకురాలు లావణ్య, సీడీపీవో శైలజ, డీఆర్‌డీఏ ఏపీడీ ఆనంద్, శంకర్, సుదర్శన్, శివలింగంతో పాటు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతిక ఉద్యమంతో ముందుకు సాగాలి

భువనగిరిగంజ్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): విప్లవ సాంస్కృతిక ఉద్యమంతో అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్‌నాయక్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో మంగళవారం బాబు జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. 1974 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఆవిర్భవించి తమ కళాలు, గళాలతో ప్రజలను చైతన్యం చేసి అనేక ఉద్యమాలు నిర్వర్తించిన చరిత్ర సమాఖ్యదేనని అన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 14, 15 తేదీల్లో జరగబోయే మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్, వెంకటనర్సింహనాయక్, శివలింగం, రాజేష్‌నాయక్, రాజునాయక్, దేవేందర్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సాగర్

భూదాన్‌పోచంపల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగం, వైద్యం, డ్రగ్స్ సమస్యలను పరిష్కరించాలని ప్రగతిశీల యువజన సమాఖ్య (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షుడు సాగర్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా పీవైఎల్ కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రంలో విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ఎండమావిలాగా మారాయని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి నిర్బంధం కొనసాగించింది. ఫలితంగా గత ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యం ప్రజలకు దూరమైందని, ప్రైవేటు వైద్యం భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సుల పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదని, ఏడాదిలో కేవలం 30వేల పోస్టులను మాత్రమే భర్తీ చేశారని విమర్శించారు. రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటన్నింటికీ వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి, భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి, మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని, 90 శాతం మంది యువత వాటి వల్ల జీవితాలను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, వైద్యం, డ్రగ్స్ సమస్యలపై అసెంబ్లీ చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16వ తేదీన పీవైఎల్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా నాయకులు పగడాల శివ, నాయకులు చిరబోయిన బాలకృష్ణ, చకిలం వెంకటేష్, ఆకుల కృష్ణ, మోహన్‌రెడ్డి, నవీన్, కిషోర్, బుచ్చయ్య, బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

రామన్నపేట, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో చేనేత కార్మికురాలు ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ మల్లయ్య, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... సిరిపురం గ్రామానికి చెందిన దోర్నాల విజయలక్ష్మి (55) చేనేత పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కుటుంబ పోషణ భారంగా మారింది. దీంతో మనస్థాపానికి గురైన ఆమె మంగళవారం చేనేత వస్త్రాల తయారీలో వినియోగించే రసాయనాన్ని తాగడంతో అపస్మారక స్థితికి వెళ్లింది. గమనించిన కుటుంబసభ్యులు రామన్నపేట ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు నార్కట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలు విజయలక్ష్మి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మల్లయ్య తెలిపారు. మృతురాలికి భర్త, ఒక కుమారుడు ఉన్నారు.

పిల్లల సహా వివాహిత అదృశ్యం

వలిగొండ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల కారణంగా వివాహిత ఆమె పిల్లలతో కలిసి అదృశ్యమైంది. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని అర్రూరు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.... అర్రూరు గ్రామానికి చెందిన జక్కుల మహేష్‌కు ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్య లక్ష్మి ఇద్దరు పిల్లలు జన్మించాక మృతి చెందింది. అనంతరం సువర్ణను రెండో వివాహం చేసుకున్నాడు. ఆమెకు ఒక బాబు శ్రీనివాస్, ఒక పాప హన్సిక జన్మించారు. ఇదిలా ఉంటే మొదటి భార్య పిల్లలకు రెండో భార్య సువర్ణకు మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ సోమవారం గొడవ జరగడంతో భర్త మహేష్ సువర్ణను మందలించాడు. దీంతో ఆమె సోమవారం ఎవరికి చెప్పకుండా ఇద్దరు పిల్లలతో ఇంటి నుంచి కనబడకుండా వెళ్లిపోయింది. చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో మహేష్ మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగేందర్‌గౌడ్ తెలిపారు.

భూతగాదాలతో ఇరువర్గాల మధ్య ఘర్షణ

● పలువురికి తీవ్ర గాయాలు ● మహిళ పరిస్థితి విషమం

తిప్పర్తి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): భూ తగాదాల నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో పలువురికి తీవ్ర గాయాలు కాగా, ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉంది. ఈ సంఘటన నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల పరిధిలోని మామిడాల గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్ఐ సాయి ప్రశాంత్, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... మామిడాల గ్రామానికి చెందిన గజ్జి చంద్రయ్య, లింగయ్య అన్నదమ్ములు. ఇరువురికి ముగ్గురు కుమారులు ఉన్నారు. వారికి అదే గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 155, 154, 75లో వేర్వేరు చోట్ల 20 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని ఇరువురు పంచుకున్నారు. కానీ 5 గుంటల భూమి విషయంలో వివాదం నెలకొంది. మూడేళ్లుగా ఈ భూ పంచాయితీ నడుస్తుంది. అన్న చంద్రయ్య కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. అతని భార్య సత్తెమ్మ కుమారులతో కలిసి వ్యవసాయం చేస్తున్నారు. మంగళవారం పొలం నాటు వేసేందుకు పనులు చేపట్టారు. ఈ పనులకు సత్తెమ్మతో పాటు కుమారులు గజ్జి శంకర్, లక్ష్మీకాంత దంపతులు, గజ్జి రామలింగం, విజయలక్ష్మి దంపతులు, సైదులుతో కలిసి పొలం పనుల్లో భాగంగా వరాలు తీస్తున్నారు. అదే సమయంలో భూమి పంచాయితీని మనస్సులో పెట్టుకున్న వారి బాబాయి గజ్జి లింగయ్య పద్మ దంపతులు, వారి కుమారులు గజ్జి శంకర్, గణేష్, సందీప్ గొడ్డలి, కర్రలతో పనులు చేస్తున్న వారిపై ఇష్టానుసారంగా దాడి చేశారు. ఈ దాడిలో తల్లి సత్తెమ్మకు తీవ్ర గాయాలు కాగా శంకర్, రామలింగం, సైదులు, వారి కుటుంబసభ్యులకు తలకు, ఇతర శరీర భాగాలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఇరు పక్షాలను విడదీసి గాయాలైన వారిని 108లో నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సత్తెమ్మను పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండలంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. బాధితుడు గజ్జి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిప్రశాంత్ తెలిపారు.



భూతగాదాలో గాయపడిన బాధితులు

పెండింగ్‌లో డీఏలను ప్రభుత్వం విడుదల చేయాలి

నల్లగొండ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన నాలుగు పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయాలని తపస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అలుగుబెల్లి పాపిరెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇరుగు శ్రీరాం, బత్తిని భాస్కర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని తపస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే అమలు చేయకుండా తాత్సారం చేస్తోందని విమర్శించారు. తపస్ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్మాగ్రహ దీక్షను చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ధర్మగ్రహ దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు నంద్యాలరెడ్డి, రాజశేఖర్, చక్రధర్, వెంకట్‌రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, వెంకటేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సెట్విన్‌లో తాత్కాలిక ఉద్యోగాలకు దరఖాస్తులు

నల్లగొండ టౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం (సెట్విన్)లో తాత్కాలిక పద్ధతిలో ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు శిక్షణ కేంద్రం ఇన్‌చార్జి ఏం.సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషన్, ఏసీ, మొబైల్ సర్వీసింగ్, సీసీ టీవీ ఇన్‌స్టాలేషన్ అండ్ సర్వీసింగ్, ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, కంప్యూటర్స్, ఆటోమొబైల్స్‌లో అనుభవం గల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు

ఆమె తెలిపారు. దేవరకొండ రోడ్డులోని గల సెట్విన్ కేంద్రంలో ఈ నెల 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు సెట్విన్ కేంద్రం ఇన్‌చార్జి సెల్ నెంబర్ 9705041789 ను సంప్రదించాలని కోరారు.

వడ్డెర సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షుడిగా చిరంజీవి

శాలిగౌరారం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర అధ్యక్షుడిగా నల్లగొండ జిల్లాకు చెందిన బొంత చిరంజీవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్, జాతీయ ప్రధానకార్యదర్శి గుంజ శ్రీనివాస్ చిరంజీవికి నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జాతీయమహిళా అధ్యక్షురాలు వేముల తిరుమలదేవి, జాతీయ మహిళా ఉపాధ్యక్షురాలు గుంజ రేణుక, జాతీయ యూత్ అధ్యక్షుడు రమేష్, మంజుల్కర్, రాష్ట్ర అధ్యక్షుడు జీవీ నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజుల, హనుమయ్య, కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సాతల గోపాల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రేపన్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని బలోపేతం చేయాలి

మర్రిగూడ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో టీడీపీని బలోపేతం చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు దోమల వెంకన్న అన్నారు. మండలంలోని దామెర బీమనపల్లి గ్రామంలో టీడీపీ నూతన సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తిరిగి టీడీపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పుష్పాల యాదయ్య వీరితో పాటు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచని శివారు ప్రాంతాలు

జిల్లాలోని పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో మునిసిపాలిటీలోని శివారు ప్రాంతాల్లో నూతన కాలనీలు ఏర్పడుతున్నాయి. అయితే ఈ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించకపోవడంతో ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు. ఆదాయం పెరుగుతున్నా అధికారులు సమస్యలను మాత్రం గాలికి వదిలేస్తున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని నల్లగొండ మునిసిపాలిటీ శివారు కాలనీల పరిస్థితి అధ్వానంగా తయారైంది. పలు కాలనీల్లో సరైన రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో వర్షాకాలంతో పాటు ప్రస్తుత సీజన్‌లోనూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- (ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్)



మామిళ్లగూడెంలో డ్రైనేజీ లేక పారుతున్న మురుగు

- అనేక ప్రాంతాల్లో కనిపించని సీసీ రోడ్లు, డ్రైనేజీలు
- రోడ్లపై పొంగిపొర్లుతున్న మురుగు నీరుతో ప్రజల ఇక్కట్లు
- దోమల బెడదతో రాత్రి అవస్థలు

నల్లగొండ మునిసిపాలిటీ పరిధిలో మొత్తం 48 వార్డులు ఉండగా అందులో 15 వార్డుల పరిధిలో శివారుకాలనీలు ఉన్నాయి. వీటిలో సగానికి పైగా వార్డుల్లో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. గత మునిసిపల్ ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయతీల నుంచి మునిసిపాలిటీలో విలీనమైన గ్రామాలు కూడా ఉన్నాయి. వీటిల్లో నామమాత్రంగా అభివృద్ధి కనిపిస్తుంది. ఒకటో వార్డు పానగల్లు నుంచి శేషమ్మగూడెం, ఎస్సీ కాలనీ, పాతపల్లె, అక్కలాయి గూడెం, గంధవారిగూడెం, ఎస్ఎల్‌బీసీ, మామిళ్లగూడెం, కతాల్‌గూడెం, బాదంగూడెం, గిరకబావిగూడెం తదితర శివారు ప్రాంతాలతో పాటు కొత్తగా ఏర్పడిన కాలనీల్లో అనేక సమస్యలతో ప్రజలు సహవాసం చేస్తున్నారు.


రోడ్లు, డ్రైనేజీలు లేక అవస్థలు

శివారుకాలనీల్లో ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. 11 వార్డు పరిధిలోని మామిళ్లగూడెం, కతాల్‌గూడెం తదితర ప్రాంతాలల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మురుగు నీరంతా ఇళ్ల మధ్యలో నిలిచి కంపుకొట్టడమే కాకుండా దోమలకు, పందులకు ఆవాసాలుగా మారాయి. 4వ వార్డు పరిధిలోని కేశరాజుపల్లి సమీపంలో అనేక చోట్ల నేటికీ మట్టి రోడ్లు మాత్రమే ఉన్నాయి. దీంతో వర్షాలు వచ్చినపుడల్లా వర్షపు నీరంతా రోడ్లపై చేరి గుంతలు ఏర్పడి నడిచేందుకు కూడా వీలు లేకుండా పోతుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఇక 8, 9వ వార్డుల పరిధిలోని ఎస్ఎల్‌బీసీ సమీపంలో గల తెలంగాణ కాలనీలో కనీసం నీటి సౌకర్యం లేకపోవడంతో ఆ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం వాటర్‌ప్లాంట్లను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది.

దోమలతో సహవాసం

పట్టణంలోని 3 వార్డు లెప్రసీ కాలనీ, రిక్షాపుల్లర్స్ కాలనీవాసుల సమస్యలు వర్ణాతీతం. పట్టణంలోని మురికి నీరంతా ఈ కాలనీ నుంచే వెళ్తుండటంతో దోమల బెడద తీవ్రంగా ఉంది. దీంతో సాయంత్రం అయిందంటే చాలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదు. దీనికి తోడు పెద్ద వర్షాలు వచ్చినప్పుడల్లా ఈ కాలనీలు జలమయానికి గురవుతున్నాయి. గిరకబావిగూడెం, బాదెంగూడెం తదితర ప్రాంతాల్లో రోడ్లు నామమాత్రంగానే దర్శనమిస్తున్నాయి. 8వ వార్డు అక్కలాయిగూడెం, గంధవారంగూడెంలలో కూడా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పారిశుధ్యం లోపించింది. ఫలితంగా దోమల బెడద అధికంగా ఉంది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయా కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివారు ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రారంభించామని అధికారులు చెబుతున్నా అది కొన్ని చోట్లకు మాత్రమే పరిమితమైంది. పలు శివారు కాలనీల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉండటంతో ప్రజలు రాత్రి సమయంలో బయటకు రావాలంటే భయపడుతున్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి



మా కాలనీలో దాదాపు అన్ని మట్టి రోడ్లు ఉన్నాయి. దీంతో వర్షాలు వచ్చినప్పుడల్లా తీవ్ర ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎన్నోసార్లు విన్నవించినా విన్నవించడం జరుగింది. అయినా ఫలితం లేదు. దీనికి డ్రైనేజీలు కూడా సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి.
- ఎస్‌కె.రషీద్, కతాల్‌గూడెం, అర్బన్‌కాలనీ

డ్రైనేజీలను నిర్మించాలి



మా గ్రామం మునిసిపాలిటీలో విలీనమైంది. అప్పట్లో గ్రామంలో రోడ్లు నిర్మించినా ముందుచూపు లేకుండా డ్రైనేజీల నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఇప్పుడు అనేక ఇబ్బందులు పడాల్సివస్తుంది. మురికి నీరంతా ఇళ్లల్లోకి పక్కనే ఉన్న పంట పొలాలలోకి తరలిస్తుండటంతో దోమల బెడద అధికంగా మారింది. తాగేందుకు సాగర్ నీరు కూడా సక్రమంగా రావడం లేదు. వారంలో ఎప్పుడో ఒకటి రెండు రోజుల వస్తాయి, కాని అవి కూడా కొద్ది సమయంలో వస్తుంటంతో నీటిని కొనుగోలు చేసి తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది.
- కంకణాల అండాలు, మామిళ్లగూడెం

శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



మునిసిపాలిటీ పరిధిలోని శివారు ప్రాంతాల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా విలీన గ్రామాలను టీయూఎఫ్ఐడీసీ కింద రూ.55 కోట్లతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా ఇప్పటికే చర్లపల్లి, మర్రిగూడ తదితర ప్రాంతాల్లో పనులను కూడా ప్రారంభించాం.
- సయ్యద్ ముసాబ్ అహ్మద్, మునిసిపల్ కమిషనర్, నల్లగొండ

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: వీరేశం



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం కట్టంగూరు మండలానికి చెందిన 84మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.26.26 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ ఏడాది కాలంలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి రూ.4.13 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 30వేల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా అందిస్తామన్నారు. 3500 ఇళ్లను నకిరేకల్ నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిందని సంబంధిత అధికారులతో కలిసి నేను స్వయంగా వచ్చి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, రెడ్డిపల్లి సాగర్, పెద్ది యాదగిరి, వెంకటాచారి, మిట్టపల్లి శివశంకర్, కుంభం అనిల్‌రెడ్డి, ఆంజనేయులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలు : సీపీఎం



సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నల్లగొండరూరల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమర్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలను విస్మరించి గత ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు బడ్జెట్ సమావేశాల్లో అధిక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయకుండా వారి జీవితాలతో ఆడకుంటుందని అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, బండ శ్రీశైలం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, కందాల ప్రమీల, వీరెపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మరుగుదొడ్లు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జ్ఞాన ప్రకాశ్‌రావు, జిల్లా ఎస్‌బీఎం కోఆర్డినేటర్లు శంకర్ బాబు, మోహినుద్దీన్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా కట్టంగూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో హమారా శౌచాలయ్ హమారా సన్మాన్ అనే నినాదంతో నవంబరు 19 నుంచి డిసెంబరు 10వ తేదీ వరకు మండలంలో చేపట్టిన కార్యక్రమాలపై సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో మరుగుదొడ్లను ఉపయోగించుకోవడం, మరమ్మతులు చేసుకోవడం అనే అంశాల గురించి వివరించారు. మరుగుదొడ్లను సక్రమ నిర్వహిస్తున్న వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీవో చింతమల్ల చలపతి, పీఆర్ఏఈ జమీల్ అహ్మద్, ఏపీవో కడియం రాంమోహన్, పంచాయతీ కార్యదర్శులు అశోక్, అనిల్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయడంపై హర్షం

నార్కట్‌పల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి- మాండ్ర రోడ్డు విస్తరణకు రూ.14 కోట్లు మంజూరు చేయడంతో పాటు ఆర్అండ్‌బీ రోడ్డుగా మార్పించినందుకు మాండ్ర గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. నకిరేకల్‌లోని క్యాంపు కార్యాలయంలో వేముల వీరేశంను మంగళవారం వారు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మాండ్ర జడ్పీ హైస్కూల్ నుంచి అనంత స్వర్ణగిరి ఆలయాల మీదుగా చిన్నతుమ్మలగూడెం వరకు పీఆర్ కింద బీటీ రోడ్డును మంజూరు చేయాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో దొండ రమేష్, అల్లాస్ రాజు, యాళ్ల జలంధర్‌రెడ్డి, మల్లెబోయిన మల్లేష్, అల్లాస్ సురేష్, మేడి యాదయ్య, విజయ్‌కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానికసంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

నార్కట్‌పల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేలా పనిచేయాలని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, శోభ దంపతులు ఎర్రవెల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నార్కట్‌పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్యతో కలిసి చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి మూలవిరాట్టు ఉన్న చిత్రపటాన్ని బహూకరించారు.

షీటీంపై విద్యార్థులకు అవగాహన

కట్టంగూరు, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కట్టంగూరు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం షీ టీంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. షీ టీం ఎలా రక్షణ కల్పిస్తుందో హెల్ప్‌లైన్ నెంబర్‌ను ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, గంజాయి, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను పాటల రూపంలో కళా బృందం సభ్యులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కట్టంగూరు ఎస్ఐ రవీందర్, షీటీం ఎస్ఐ విజయలక్ష్మి, పాఠశాల హెచ్ఎం అంబటి, ఇన్‌చార్జి ఎంఈవో అంజయ్య, ఇన్‌చార్జి హెచ్ఎం ఆథోని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విగ్రహరూపం మార్చడం అవమానించడమే



మునుగోడు: తెలంగాణ తల్లి విగ్రహానికి అభిషేకం చేసి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు, గట్టుప్పల్, శాలిగౌరారం, మర్రిగూడ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహరూపాన్ని మార్చటం తెలంగాణ తల్లిని అవమానించటమేనని మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని పలు మండలాల్లో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేశారు. మునుగోడు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి అభిషేకం చేసి పూలమాలలు వేశారు. అనంతరం చౌరస్తాలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మార్పు పేరుతో అభివృద్ధిని మాత్రం ఆచరణలో విస్మరించిందని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని కాంగ్రెస్ తల్లి హస్తం రూపంగా మార్పు చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వమే చేసిందని ప్రగల్బాలు పలుకటం శోచనీయమన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి కోసమే పాకులాడుతున్నాడని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్దిటి బుచ్చిరెడ్డి, పగిళ్ల సతీష్, పోలగోని సైదులుగౌడ్, మందుల సత్యంకురుమ, పూల వెంకటేశం, ఏరుకొండ శ్రీనివాస్, యడవెల్లి సురేష్‌కుమార్, ఈద శరత్‌బాబు, అయితగోని విజయ్‌గౌడ్, మారగోని అంజయ్య, జక్కలి లోకేష్, నన్నూరి భూపతిరెడ్డి, బాలరాజుగౌడ్, జలేందర్, వరగంటి శంకర్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, సుఖేందర్, కట్కూరి శ్రీను, శంకర్, గాలయ్య, సైదులు, రవి పాల్గొన్నారు.

● గట్టుప్పల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోరిగె సత్తయ్య, నాయకులు బండారు చంద్రయ్య, అశోక్, అంజయ్య, కిషోర్, అబ్బయ్య పాల్గొన్నారు.

● శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, నాయకులు మామిడి సర్వయ్య దాసరి నథానియల్, దుబ్బ వెంకన్న, శేఖర్ బాబు, చంద్రమౌళి, రమేష్, అంబాల కృష్ణ, నర్సయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

● మర్రిగూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపం వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బచ్చు రామకృష్ణ, ఉరిపక్క నగేష్, రామిడి వెంకటరమణారెడ్డి, చైర్మన్ పందుల యాదయ్య పార్టీ మండల అధ్యక్షుడు శంకర్, యాదయ్య, మారగోని వెంకన్న, భిక్షం పలువురు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల అరెస్ట్ అప్రజాస్వామికం



వేములపల్లి: పోలీస్‌స్టేషన్ వద్ద ఆశా కార్యకర్తలు

మునుగోడు, చిట్యాల, కట్టంగూరు, కనగల్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుత ఆందోళన చేయడానికి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆశా కార్యకర్తలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని పలువురు నాయకులు అన్నారు. ఆశ వర్కర్ల సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో హైదరాబాద్‌కు వెళ్తున్న ఆశా వర్కర్లను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. మధ్యాహ్నం అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. వారికి సీఐటీయూ నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పోలీసుల చర్యలను నాయకులు ఖండించారు. ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ.18వేల కనీసవేతనం అందించాలని డిమాండ్ చేశారు.

● మునుగోడు పోలీసులు వివిధ గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లను ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు నేతృత్వంలో పలువురు నేతలు స్టేషన్‌లో ఉన్న సమయంలో ఆశా వర్కర్లను కలిసి సంఘీభావం తెలిపారు.

● చిట్యాలలో ఆశా కార్యకర్తలను అరెస్ట్ చేయడం అక్రమమని సీఐటీయూ జిల్లా నాయకుడు జిట్ట నగేష్ విమర్శించారు. అరెస్ట్ చేసిన ఆశా కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌లో కలిసి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, ఆశా వర్కర్లు జయమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

● కట్టంగూరులో అరెస్టు అయిన వారిలో ధనలక్ష్మి, సునిత, శ్రీలత తదితరులు ఉన్నారు.

● కనగల్‌లో నిర్మల, అంజమ్మ, అలివేలు, సునంద, లక్ష్మి, రాధ, శ్రీదేవి, కల్పన పోలీసులు అరెస్ట్ చేశారు.

లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవాలి

కనగల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని కేసులను రాజీ చేసుకోవాలని కనగల్, నార్కట్‌పల్లి ఎస్ఐలు విష్ణుమూర్తి, క్రాంతికుమార్ అన్నారు. ఈ నెల 14వ తేదీన నిర్వహించే జాతీయ మెగా లోక్‌అదాలత్‌పై పోలీస్‌స్టేషన్లలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డ్రంక్ అండ్ డ్రైవ్, పిటీ కేసులతో పాటు రాజీపడదగిన అన్ని కేసులను వివరించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీమార్గంతో ఇరుపక్షాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.

బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం

నార్కట్‌పల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని అమ్మనబోలులో బీజేపీ మండల అధ్యక్షుడు కొర్వి శంకర్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలకు మంగళవారం నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. మొత్తం నాలుగు బూత్‌లకు అధ్యక్షులుగా పోచం వెంకటేశ్వర్లు, శ్రీపతి రాకేష్, కట్టంగూరు శ్రీహరి, బద్దం సూర్యప్రకాష్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికల ఇన్‌చార్జిగా తాటిపాముల శివకృష్ణ వ్యవహరించగా సమావేశంలో నాయకులు అక్కెనపల్లి సత్తయ్య, రాపోలు సంతోష్, ఎడమ పురుషోత్తంరెడ్డి, రాపోలు గాయత్రి, బండ మధుకర్‌రెడ్డి, వల్లోజు శివ, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్‌ల ఆర్థిక సహాయం

మునుగోడు, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మునుగోడు మండల కేంద్రంలో మెకానిక్‌గా పనిచేస్తున్న కల్వకుంట్ల గ్రామానికి చెందిన కమల్ల మధు అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈ మేరకు బాధిత కుటుంబం నిరుపేద కావటంతో ఆదుకునేందుకు సహచర మెకానిక్‌లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తనవంతుగా పలువురు మెకానిక్‌లు చేసిన విరాళంతో రూ.41వేలు జమయ్యాయి. ఆ డబ్బులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

మంగళగౌరి దేవిగా ఎల్లమ్మ



కనగల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారు మార్గశిరమాసం మంగళవారం పురస్కరించుకుని మంగళగౌరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అఆలయ ప్రదిక్షణలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో కుంకుమ అభిషేక పూజలు జరిపించి చీర సారె ఒడిబియ్యం బోన నైవేద్యాల ను సమర్పించుకున్నారు.

దేవాదాయశాఖ భూముల సర్వే

సర్వే నివేదిక కలెక్టర్‌కు సమర్పిస్తా : దేవాదాయ శాఖ డివిజన్ అధికారి సుమతి



పెద్దకాపర్తిలో భూముల సర్వేలో పాల్గొన్న దేవాదాయశాఖ అధికారి సుమతి, సర్వేయర్ రజనీకాంత్

చిట్యాలరూరల్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో శ్రీతిరుమలనాథస్వామి దేవాలయానికి సంబంధించిన భూములను మంగళవారం అధికారులు సర్వే చేయించారు. తాము నిర్వహించిన పెద్దకాపర్తి శివారులోని దేవాదాయశాఖ భూములను డిజిటల్ సర్వే చేశామని, ఆ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని దేవాదాయశాఖ డివిజన్ అధికారి సుమతి, సర్వేయర్ రజనీకాంత్ తెలిపారు. దేవాలయం, దేవాదాయశాఖకు చెందిన భూములను సర్వే చేపట్టామని భూములు ఎలాంటి కబ్జాలకు గురికాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆక్రమణలు చేపడితే నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఈవో అంబటి నాగిరెడ్డి, పొట్లపల్లి చిన్నస్వామి, చేకూరి గణేష్, పొట్లపల్లి నర్సింహ, మాచర్ల యాదగిరి, ఏర్పుల దామోదర్, ఏర్పుల యాదయ్య, మోర రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు.

'భగవద్గీత' శ్లోకాల కంఠస్థ పోటీల్లో బహుమతులు

నార్కట్‌పల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నల్లగొండలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో నార్కట్‌పల్లి మండలంలోని నెమ్మాని స్ఫూర్తి విద్యాలయం విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థులు సీనియర్, జూనియర్ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. సీనియర్ విభాగంలో కుక్కల శార్వాణి (ప్రథమ), చెరుకు వైష్ణవి (ద్వితీయ), జూనియర్ విభాగంలో బసిరెడ్డి లక్ష్మీశృతిక (ప్రథమ), బుర్రి వైభవ్ (ద్వితీయ) స్థానాల్లో నిలిచి బహుమతులను అందుకున్నారు. నల్లగొండ కౌన్సిలర్ యామ కవిత ఇతర న్యాయ నిర్ణేతలు విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో టీటీడీ కల్యాణ మండపం ఇన్‌చార్జి సేవాలాల్ నాయక్, విద్యాలయం ప్రిన్సిపాల్ వంగాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ డిమాండ్
PUBLIC DEMAND

కుక్కలు, కోతుల బెడదతో ఇక్కట్లు

కట్టంగూరు, శాలిగౌరారం, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి):కట్టంగూరు, శాలిగౌరారం మండలాల్లో కోతులు, కుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెల రోజుల క్రితం వరకు కట్టంగూరు గ్రామంలో చూద్దామన్నా కనిపించని కోతులు పదుల సంఖ్యలో గుంపులుగుంపులుగా తిరుగుతూ ప్రజలను, వ్యాపారస్తులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. పంట పొలాలను, పత్తి చేలను తొక్కేస్తూ పంటలకు నష్టం కలిగిస్తున్నాయి. అధికారులు చొరవచూపి కోతులను తరిమివేయాలని ప్రజలు కోరుతున్నారు.

● శాలిగౌరారం మండలంలో వీధి కుక్కలు యథేచ్ఛగా స్వైరవిహారం చేస్తున్నాయి. మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వీధులన్నీ కుక్కలకు నిలయాలుగా మారాయి. రాత్రి సమయంలో నకిరేకల్ - గురజాల ప్రధాన రహదారిపై వల్లాల, అడ్లూర్, శాలిగౌరారం మార్కెట్ శాలిలింగోటం, రామగిరి, గురజాల గ్రామాల్లో ద్విచక్ర వాహనదారులపై కుక్కలు వెంటపడి మూకుమ్మడిగా దాడి చేస్తూ గాయపరుస్తున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇటీవల కాలంలో అడ్లూర్, బాలిశెట్టిగూడెం, శాలిగౌరారంలో ముగ్గురు వ్యక్తులు కుక్కల దాడిలో గాయపడ్డారు. మండలంలోని ఆకారం, తక్కెళ్లపహాడ్, భైరవునిబండ, కొత్తపల్లి, పెర్కకొండారం, మాదారం, చిత్తలూరు గ్రామాల్లో కూడా కుక్కల బెడద తీవ్రంగా ఉందని గ్రామస్థులు వాపోతున్నారు.

రోడ్డు కుంగుబాటు .. పని తీరు నగుబాటు ..

పనులు పూర్తికాక ముందే కుంగిన బీటీ రోడ్డు



నార్కట్‌పల్లిలో కుంగిన రోడ్డు (వృత్తంలో)

నార్కట్‌పల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ఇంకా పూర్తి కాలేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కానీ రోడ్డు ఓ చోట కుంగుబాటుకు గురైంది. కుంగిన ప్రదేశాన్ని సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు కానీ కాంట్రాక్టర్ కాని గుర్తించినట్లు లేదు. నార్కట్‌పల్లి పట్టణ రోడ్డు విస్తరణల్లో భాగంగా కామినేని రోడ్డు వరకు పనులు చేపట్టారు. ఎస్‌పీఆర్ పాఠశాలకు ఎదురుగా కామినేని వైపునకు వచ్చే రోడ్డు ఓ చోట కుంగింది. దగ్గరికి వచ్చే వరకు కూడా రోడ్డు కుంగినట్లు కనపడటం లేదు. కుంగిన చోట రోడ్డు మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

పుష్కరిణి నీరు కలుషితంపై ఫిర్యాదు

నార్కట్‌పల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెర్వుగట్టుపై ఉన్న స్వామి వారి పుష్కరిణి నీరు కలుషితమవుతుందని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి సంగెపాక రాంబాబు ఆవేదన చెందారు. ఈ మేరకు మంగళవారం పుష్కరిణిని సందర్శించారు. పుష్కరిణి పక్కనే ఎగువన ఉన్న భవనంలో గల సెప్టిక్ ట్యాంకు నీరు పైపుల్లో లీకేజీతో పుష్కరిణిలో కలుస్తున్నాయని ఈవోకు ఫిర్యాదు చేశారు. వెంటనే మరమ్మతులు చేయించి పుష్కరిణి నీటిని అపరిశుభ్రం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో బొడ్డుపల్లి ఉమేశ్, క్రాంతికుమార్, రాచకొండ కార్తీక్, చిక్కుల మహేష్, శివ, బోయపల్లి సతీష్ ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
బుధవారం 11 డిసెంబరు 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 78

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.122	198	220
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.122	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.0 కనిష్ఠం 22.0

రియల్ ఎస్టేట్‌లో కదలిక



ఉమ్మడి జిల్లాలో రియల్ వ్యాపారం మళ్లీ ఊపందుకుంటోంది. ఈ ఆర్థిక సంవత్సరం ఆరంభం నుంచీ కాస్త స్తబ్దుగా ఉన్న మార్కెట్‌లో ఇటీవలే కాస్త కదలిక వచ్చింది. ఇప్పుడిప్పుడే రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరుగుతోంది. హైదరాబాద్, హెచ్ఎండీఏ పరిధిలో హైడ్రా చర్యలతో అక్కడ ప్లాట్లు కొనుగోలు చేయాలంటే ఒకటికి పదిసార్లు ఆలోచిస్తున్న పెట్టుబడిదారులు, ప్రధానంగా మధ్యతరగతివర్గాల ప్రజలు సురక్షితమైన ప్రాంతాల్లో, నగర శివార్లలో ఉండే ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రాంతాల్లో కొనుగోళ్లు చేస్తున్నారు.
- (ఆంధ్రజ్యోతిప్రతినిధి,నల్లగొండ)

- నవంబరులో పుంజుకున్న వ్యాపారం
- స్థలాల కొనుగోలుకు మొగ్గు చూపుతున్న అన్ని వర్గాలు
- సురక్షిత పెట్టుబడులనే నమ్మకంతో ఇళ్ల స్థలాల కొనుగోళ్లు
- ధర తగ్గించి విక్రయిస్తుండటమూ కారణం

ఉమ్మడి జిల్లాలోని మునిసిపాలిటీలు, పట్టణాలు, జాతీయ రహదారుల వెంట ఇళ్ల స్థలాల క్రయవిక్రయాలు పెరిగాయి. మొత్తంగా గత ఏడాదితో పోలిస్తే లావాదేవీలు తక్కువగానే ఉన్నా, నవంబరు నుంచి మళ్లీ ఊపందుకోవడంతో ఇదే పరిస్థితి వచ్చే ఏడాది మార్చి నెలాఖరు వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

సానుకూల పరిస్థితులతో రియల్‌కు ఊపు

కరువు నుంచి ఉపశమనం కలగడమే గాక వానాకాలంలో వ్యవసాయంలో ఆదాయం కలిసి రావడంతో మధ్యతరగతి వర్గాలు తక్కువ మొత్తంలోనైనా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారు. సమీప పట్టణాలు, సమీప ప్రాంతాల్లో వెంచర్లలో ప్లాట్లు కొనుగోలుచేస్తున్నారు. వీరితో పాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సైతం ఇటీవల రియల్ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారు. హైదరాబాద్ మార్కెట్ ఆశాజనకంగా లేకపోవడం, స్థలాలకు భద్రత లేకపోవడంతో జిల్లాలోనే పెట్టుబడులు సురక్షితమని భావించి ఇక్కడే కొనుగోళ్లు చేస్తున్నారు. వ్యాపారాల్లో సైతం ఆశాజనక లాభాలు వస్తుండడంతో వ్యాపారులు, చిరువ్యాపారులు సైతం రియల్ రంగంలో పెట్టుబడులు పెడుతున్నారు. ప్రధానంగా హైదరాబాద్, హెచ్ఎండీఏ పరిధిలో హైడ్రా ఆపరేషన్‌తో అక్కడ ప్లాట్లు కొనుగోలుచేస్తే భవిష్యత్‌లో ఏ ఇబ్బంది వస్తుందోననే ఆందోళన ప్రజల్లో ఉంది. దీంతో సురక్షితమైన పెట్టుబడులకు ఉమ్మడి జిల్లాలోని సరిహద్దు ప్రాంతాలైన చౌటుప్పల్, భువనగిరి, నార్కట్‌పల్లితో పాటు, మాల్, చింతపల్లి, ఉమ్మడి జిల్లాలోని పట్టణాల సమీపంలో వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తున్నారు. రీజనల్ రింగురోడ్డు వస్తుందనే స్పష్టత రావడం, హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి విస్తరణ ఉంటుందని, పారిశ్రామిక కారిడార్ ఏర్పాటవుతుందనే ప్రచారం బలపడడంతో ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల క్రయవిక్రయాలు, కొత్త వెంచర్లు ఊపందుకున్నాయి. ఇళ్ల స్థలాల ధరలు సైతం గత ఏడాది కంటే తగ్గించి విక్రయిస్తుండటంతో రియల్ వ్యాపారం పుంజుకోవడానికి

- మిగతా 6వ పేజీలో...

నవంబరులో 20వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 15 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో కలిపి ఒక్క నవంబరు నెలలో 20వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. గత ఏడాది నవంబరులో కేవలం 9వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరగ్గా, ప్రభుత్వానికి రూ.26కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఈ ఏడాది నవంబరులో 20వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్‌తో ప్రభుత్వానికి రూ.69కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది అక్టోబరులో 10వేల డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కాగా, రూ.29కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది అక్టోబరులో 10,500 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరగ్గా రూ.33 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు 1,43,426 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ చేయగా, రూ.412కోట్ల ఆదాయం వస్తే, ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు 93,830 డాక్యుమెంట్లకు రూ.277కోట్ల ఆదాయం వచ్చింది.

ఈ ఏడాదంతా రిజిస్ట్రేషన్లలో కొంత మందగమనంగా ఏర్పడగా, అక్టోబరు చివరి వారం నుంచి తిరిగి పుంజుకుంది. నవంబరులో గత ఏడాది కంటే రెట్టింపు డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇదే ఒరవడి కొనసాగే సూచనలుండడం, మార్కెట్లో ధరలు కూడా తగ్గడంతో రానున్న నాలుగు నెలలు ఇదే ట్రెండ్ కొనసాగితే రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగనుంది.



నల్లగొండలో సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్షకులు

సమాన పనికి
సమాన వేతనం

- సమగ్ర శిక్షకుల నిరధిక సమ్మె
- మూతపడిన ఎమ్మార్సీ కార్యాలయాలు

విద్యాశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్షా ఉద్యోగులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. తమ సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తామని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ గత నెల 18న ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చింది. మండల, జిల్లా కేంద్రాల్లో ఈ నెల 6, 7, 9 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 10 నుంచి సమగ్ర శిక్షా ఉద్యోగులంతా నిరవధిక సమ్మెకు దిగారు.
- (ఆంధ్రజ్యోతి,మోత్కూరు)

సమగ్ర శిక్షా పథకంలో యాదాద్రి జిల్లాలో 521 మంది, సూర్యాపేట జిల్లాలో 759 మంది, నల్లగొండ జిల్లాలో 1,111 మంది, మొత్తం ఉమ్మడి జిల్లాలో 2,391 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొదట్లో సర్వశిక్షా అభియాన్‌లో, ప్రస్తుతం సమగ్ర శిక్షా పథకంలో పనిచేస్తున్న ఈ సిబ్బంది అరకొర వేతనాలతో కుటుంబాన్ని పోషించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. సుమారు 20 ఏళ్లుగా తక్కువ వేతనంతో వీరు పనిచేస్తున్నారు. రూ.1,000 వేతనంలో వీరి ఉద్యోగం మొదలైంది. ఇప్పుడు రోజంతా ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేసినా ప్రభుత్వం నెలకు రూ.19,500 మాత్రమే ఇస్తోంది. ఎప్పటికైనా రెగ్యులర్ కాకపోతుందా, జీవితాలు బాగుపడకపోతాయా అనే ఆశతో వారంతా తక్కువ వేతనమైనా ఇంతకాలం పనిచేస్తూ వస్తున్నారు. ప్రభుత్వాలు మారినా ఏళ్లుగా వారి బతుకులు మారకపోవడంతో సమగ్ర శిక్షకులు నిరవధిక సమ్మెకు దిగారు.

కార్యాలయాలు మూత

సమగ్ర శిక్షకులు నిరవధిక సమ్మె చేస్తుండటంతో ఎమ్మార్సీ కార్యాలయాలు, భవిత కేంద్రాలు మూత పడ్డాయి. కేజీబీవీల్లో విద్యాబోధన కుంటుపడింది. డాటా ఎంట్రీ పనులు నిలిచిపోయాయి. విద్యాశాఖలో జిల్లా స్థాయిలో ఏపీవోలు, సాంకేతిక నిపుణులు, సిస్టమ్ అనలిస్టులు, మండల స్థాయిలో ఎంఐఎస్‌లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, మెసెంజర్లు పనిచేస్తున్నారు. స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సీఆర్‌పీలు, భవిత కేంద్రాల ఉపాధ్యాయులు, పాఠశాలల్లో ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లు, కేజీబీవీల్లో పని చేసే ఉపాధ్యాయులు, ఎస్‌వోలు, ఏఎన్ఎంలు, పీఈటీలు, అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వంటవారు, వాచ్‌మెన్‌లు, స్వీపర్లు, స్కావెంజర్లు ఇలా సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న అన్ని విభాగాల

- మిగతా 7వ పేజీలో...

రేవంత్‌రెడ్డి సీఎం అయినా నెరవేరని హామీ



రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మా సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన సీఎం పదవి చేపట్టి ఏడాది అవుతున్నా ఇచ్చిన హామీ అమలు చేలేదు. మాకు చెల్లిస్తున్న అతి తక్కువ వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేకపోతున్నాం. ఇతర ఉద్యోగాలకు వెళ్లేందుకు వయసు పరిమితి కూడా దాటింది. ప్రభుత్వం వెంటనే స్పందించి మా ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలి. సమస్యలు పరిష్కరించాలి.
- మోహనాచారి, డాటా ఎంట్రీ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు

● ఆశా కార్యకర్తల అరెస్ట్



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా వర్కర్లను జిల్లా వ్యాప్తంగా పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వారిని ఉదయమే అరెస్ట్‌చేసి ఆయా స్టేషన్లకు తరలించి సాయంత్ర సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. 8 ● నల్లగొండ

గుట్టలో గోవు పూజల
జాడేదీ!

- గతంలో ప్రధానాలయం ఎదురుగా పూజలు
- ఆలయ పునర్నిర్మాణంతో నిలిపివేత
- తిరిగి పునరుద్ధరించాలని కోరుతున్న భక్తులు

6

ఏకకాలంలో చదువు, శిక్షణ

- ఉన్నత విద్యావిధానంలో సంస్కరణలకు యూజీసీ శ్రీకారం
- కోర్సుల్లో ప్రవేశాలకు ఏడాదికి రెండుసార్లు అవకాశం

న్యాయస్థానాలతోనే పౌరహక్కులకు రక్షణ

జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి నాగరాజు

నల్లగొండ టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మానవ హక్కులకు భంగం కలిగినపుడు న్యాయస్థానాల ద్వారా వాటిని కాపాడుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎం.నాగరాజు అన్నారు. ప్రపంచ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం న్యాయ సేవాధికార సంస్థలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరులకు పలు హక్కులను రాజ్యాంగం కల్పించిందని, వాటిని ప్రజలు స్వేచ్ఛగా అనుభవించవచ్చన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మానవహక్కుల రక్షణకు ఐక్యరాజ్యసమితి సూచనల మేరకు అన్ని దేశాల్లో డిసెంబరు 10న మానవహక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మానవ హక్కులతో పాటు అన్ని ప్రాణుల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం కోర్టు ప్రాంగణం నుంచి గడియారం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఫ్యామిలీ కోర్టు జడ్జి డి.దుర్గప్రసాద్, నాలుగో అదనపు జడ్జి కవిత, పోక్సో కోర్టు జడ్జి కులకర్ణి విశ్వనాథ్ దిలీప్‌రావు, సీనియర్ సివిల్ జడ్జి డీ.వీ.ఆర్.తేజోకార్తీక్, మెజిస్ట్రేట్లు శిరీష, సౌందర్య, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వెంకట్‌రెడ్డి, జి.లింగయ్యగౌడ్, న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎం.వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

రోగులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

డీఎంహెచ్‌వో శ్రీనివాస్



తిరుగండ్లపల్లి ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

మర్రిగూడ, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): వైద్య సేవల కోసం ఆస్పత్రికి వచ్చిన రోగులను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని డీఎంహెచ్‌వో పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేసి గర్భిణులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వంట గదిలో ఆహారాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీకి వచ్చే గర్భిణులకు పౌష్ఠికాహారం అందజేయాలని సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో కేసా రవి, ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జి శాలిని, సిబ్బంది ఉన్నారు.

గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ టౌన్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్ష లకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం ఆయన తన ఛాంబర్‌లో అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో గ్రూప్-2 పరీక్షలకు 29,918 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, అందుకు నల్లగొండలో 59, మిర్యాలగూడ పట్టణంలో 28, మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నల్లగొండలో 21,777 మంది అభ్యర్థులు, మిర్యాలగూడలో 7,141 మంది మొత్తం 29,118 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షలు సవ్యంగా నిర్వహించేందుకు ముగ్గురు రీజనల్ కో-ఆర్డినేటర్లు, 99 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులను, 31 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, 17 మంది జాయింట్ రూట్ ఆఫీసర్లను, 244 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను కోరారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన తనిఖీ ఏర్పాట్లు చేయాలని, అభ్యర్థులు ఎవరు పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకుండా మహిళ, పురుష అభ్యర్థులను వేర్వేరుగా తనిఖీ చేయాలన్నారు. పరీక్ష నిర్వహించే 15, 16 తేదీల్లో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులను, తగినన్ని బస్సులు పెంచాలని ఆర్టీసీ అధికారులను, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైనంత మెడికల్ సిబ్బందితోపాటు, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, పరీక్ష కేంద్రాల పరిధిలో పరిశుభ్రత ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నియమించిన ఆర్టీవలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. పరీక్షలు నిర్వహించే రెండు రోజులు పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలన్నారు. పరీక్షలు ఉదయం10 నుంచి మధ్యాహ్నం 12.30వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు పూటలు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డీఆర్వో అమరేందర్, నల్లగొండ, మిర్యాలగూడ డీఎస్పీలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

సాగర్‌లో పనిచేయడం నా అదృష్టం

- ఎస్ఈ శ్రీధర్‌రావు
- ఘనంగా శంకుస్థాపన దినోత్సవం



శంకుస్థాపన దినోత్సవంలో మాట్లాడుతున్న ఎస్ఈ శ్రీధర్‌రావు

నాగార్జునసాగర్, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ప్రసిద్ధి చెందిన అతి పెద్ద మానవ నిర్మిత కట్టడం నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారిగా పనిచేయడం తన అదృష్టమని ఎస్ఈ శ్రీధర్‌రావు అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పునాది రాయి వేసి మంగళవారం నాటికి 69 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శంకుస్థాపన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు నిర్మాణానికి నాటి ప్రధాని నెహ్రూ వేసిన పైలాన్ పిల్లర్‌ను రంగు రంగుల పూలతో అలంకరించి, ఇంజనీర్లు, అధికారులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం డ్యాం నిర్మాణంలో పాలుపంచుకున్న మొదటి సీఈ మీర్‌జాఫర్ అలీ విగ్రహానికి, కార్మికుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పైలాన్ పిల్లర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఈ శ్రీధర్‌రావు మాట్లాడుతూ, సాగర్ ప్రాజెక్టు అధికారిగా పనిచేయడం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన ప్రాజెక్టును కాపాడుకోవల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. ఈఈ మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ, ప్రస్తుత నీటి సంవత్సరంలో ప్రాజెక్టుకు అతి తక్కువ కాలంలో భారీ వరద రావడంతో తొందరగా నిండిందని, దీంతో ఆరుసార్లు ప్రాజెక్టు గేట్లు ఎత్తామన్నారు. ప్రాజెక్టు కింద ఆయకట్టుకు రెండు పంటలకు సాగు నీరు, గ్రామాలకు తాగునీటిని అందజేస్తామన్నారు. క్రస్ట్ గేట్ల ద్వారా ఈ ఏడాది 940 టీఎంసీల నీటిని దిగువకు విడుదల చేశామన్నారు.

సాగర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఇంజనీర్లు, అధికారుల సహకారంతోనే డ్యాం పర్యవేక్షణ సాధ్యమవుతోందన్నారు. కార్యక్రమంలో డీఈ శ్రీనివాస్‌రావు, ఏఈలు నరసింహమూర్తి, సత్యనారాయణ, కృష్ణయ్య, ఎస్పీఎఫ్ ఆర్ఐ శ్రీనివాస్‌రావు, ఎస్ఐ రఘుబాబు, ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలకు స్థలాన్ని కేటాయించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



కళాశాల నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

తిప్పర్తి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): జూనియర్ కళాశాల నిర్మాణానికి సరిపడా స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ఇలాత్రిపాఠి అన్నారు. మండల కేంద్రానికి ఐదు రోజుల క్రితం ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుకాగా, అందుకు అవసరమైన స్థలాన్ని కలెక్టర్ ఇలాత్రిపాఠి మంగళవారం పరిశీలించారు. జూనియర్ కళాశాల నిర్మాణానికి సుమారు మూడు ఎకరాల భూమి అవసరమున్నందున ఆ మేరకు స్థలం సేకరించాలని తహసీల్దార్ డి.స్వప్నను ఆదేశించారు. ఆమె వెంట మండల ప్రత్యేక అధికారి ఛాయాదేవి, ఎంపీడీవో ఎ.వెంకటేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరసింహస్వామి, తదితరులు ఉన్నారు.

నేడు ఏకసభ్య కమిషన్ రాక

(ఆంధ్రజ్యోతి, నల్లగొండ టౌన్): ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ఛైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ బుధవారం నల్లగొండలో బహిరంగ విచారణ నిర్వహిస్తారని కలెక్టర్ ఇలాత్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఎస్సీ కుల సంఘాల నాయకులు, ప్రజల నుంచి కలెక్టరేట్‌లో వినతులు తీసుకుంటారని తెలిపారు.

తిరుమలగిరి(సాగర్)కు
పీహెచ్‌సీ మంజూరు

తిరుమలగిరి(సాగర్), డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలానికి నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిన ప్రభుత్వం తాజాగా పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఎనిమిదేళ్ల క్రితం మండలాల పునర్విభజనలో భాగంగా తిరుమలగిరి(సాగర్) మండలం నూతనంగా ఏర్పాటైంది. ఈ క్రమంలో అనుముల, పెద్దవూర, నిడమనూరు మండలాలకు చెందిన గ్రామాలను విడదీసి 15 రెవెన్యూ గ్రామాలతో మండలాన్ని ఏర్పాటు చేశారు. అయితే అప్పటి నుంచి పీహెచ్‌సీ ఏర్పాటు కాకపోవడంతో ఆయా మండలాల నుంచి నూతన మండలంలో కలిసిన ప్రజలు పాత మండలాల పీహెచ్‌సీల ద్వారానే వైద్యసేవలు పొందుతున్నారు. ఈ విషయాన్ని కొన్నేళ్లుగా ఇక్కడి ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకొచ్చి నూతనంగా పీహెచ్‌సీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులు చేశారు. దీంతో స్థానిక శాసనసభ్యుడు కుందూరు జైవీర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు మండలంలో రూ.1.48కోట్ల వ్యయంతో పీహెచ్‌సీని నిర్మించేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది. దీనిపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

గిరిజన పెద్ద హర్జ్యానాయక్ మృతి



దేవరకొండ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని మర్రిచెట్టు తండాకు చెందిన గిరిజన పెద్ద నేనావత్ హర్జ్యానాయక్(86) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మర్రిచెట్టుతండాతోపాటు మరో ఆరు తండాలకు పెద్దగా వ్యవహరించేవారు. ఏడు తండాల్లో గిరిజనులకు ఏ సమస్య వచ్చినా సామరస్యంగా పరిష్కరించేవారని గిరిజనులు తెలిపారు. హర్జ్యానాయక్ మృతిపట్ల మర్రిచెట్టుతండా మాజీ సర్పంచ్ నేనావత్ శీను నాయక్, కిషన్ బావోజీ, గిరిజన నాయకులు సంతాపం తెలిపి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

నేడు సీఎం కప్ పోటీలు

పెద్దవూర, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 4గంటల వరకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి ఎం పికైన విద్యార్థులను జిల్లాస్థాయికి పంపనున్నట్లు తెలిపారు.

పర్యాటక కేంద్రం.. పార్కులు అధ్వానం



ఎండిన గడ్డితో పైలాన్ ఎస్‌బీఐ పార్క్

ప్రపంచ పర్యాటకకేంద్రం, అంతర్జాతీయ బౌద్ధ క్షేత్రంగా గుర్తింపు పొందిన నాగార్జునసాగర్‌లో పార్కుల పరిస్థితి అధ్వానంగా ఉంది. దేశ, విదేశాల నుంచి నాగార్జునసాగర్‌కు వస్తున్న పర్యాటకులు సేద తీరడానికి సరైన పార్కులు లేవు. వందల కిలో మీటర్ల దూరం నుంచి వస్తున్న పర్యాటకులు పార్కుల పరిస్థితి చూసి నిరాశ చెందుతున్నారు. తప్పని పరిస్థితుల్లో చెట్ల నీడనే సేద దీరుతున్నారు. పర్యాటకులు కుటుంబసభ్యులతో మధ్యాహ్న భోజనం కలిసి చేయాలంటే ప్రధాన రహదారి వెంట ఉన్న చెట్ల నీడను ఆశ్రయించాల్సి వస్తోంది.

- (ఆంధ్రజ్యోతి, నాగార్జునసాగర్):

- చెట్లకిందే సేద.. ఎవరికీ పట్టని బాధ
- పాత తరం నటుల షూటింగ్‌లకు అడ్డా
- ప్రస్తుతం ఎండిన గడ్డి, పిచ్చి మొక్కలు దర్శనం
- వందల కిలో మీటర్ల దూరం నుంచి వస్తున్న పర్యాటకులకు నిరాశ

పుష్కరాల సమయంలో సాగర్ ప్రధాన డ్యాం వద్ద ఉన్న ఫిల్లర్ పార్కులో ఉన్న నీడనిచ్చే పెద్ద పెద్ద చెట్లను నరికేసి చిన్న చిన్న పూల మొక్కలు



ఆనవాళ్లు కోల్పోయిన పార్కులో ఫౌంటేన్

నాటారు. దీంతో ఆ పార్కులో కూర్చుందామంటే కనీసం నీడ కూడా లేని పరిస్థితి. ఎస్‌బీఐ బ్యాంకు అవరణలో ఉన్న పార్కులో ఒకప్పుడు ఫౌంటేన్‌లు, కాటేజీలు, పచ్చటి గడ్డితో కళకళలాడేవి. ప్రస్తుతం అక్కడ ఫౌంటేన్ ఆనవాళ్లు కూడా లేవు. కాటేజీల ఇనుప రాడ్లు చోరీకి గురయ్యాయి. పార్కులో ఎండిన గడ్డి ఉంది. హిల్‌కాలనీలో ఎర్త్ డ్యాంకు ఆనుకొని ఉన్న డౌన్ పార్కు గోడలు కూలిపోయాయి. పర్యాటక కేంద్రంలోని పార్కుల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే మునిసిపాలిటీ, ఎన్నెస్పీ అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు, పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గత మెంతో ఘనం..

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో సాగర్‌లో ఉన్న ఉద్యోగులు, ఇంజనీర్లు, సాగర్‌కు వచ్చే పర్యాటకులు ఆహ్లాదంగా గడపటానికి నెహ్రూ పార్కు, డౌన్ పార్కు, చిల్డ్రన్ పార్కు, శివం పార్కు, పిల్లర్ పార్కులు నిర్మించారు. ఆ పార్కుల్లో ఆహ్లాదంతో పాటు సినిమా షూటింగ్‌లు కూడా జరిగేవి. పాత తరం నటులు ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్‌బాబు, నాగార్జున, శ్రీదేవి, జమున నటించిన ఎన్నో సినిమాల షూటింగ్‌లు సాగర్‌లోనే జరిగాయి.

దృష్టి సారించని ప్రభుత్వం

నాగార్జునసాగర్ కాలనీలు, తాగు నీరు, పార్కులు, విద్యుత్ నిర్వహణ బాధ్యత అంతా ఎన్నెస్పీ పరిధిలో ఉండేది. 2018లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం నాగార్జునసాగర్‌ను నందికొండ మునిసిపాలిటీగా ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి కాలనీల్లో విద్యుత్‌ను ట్రాన్స్‌కోకు అప్పగించారు. కాలనీలకు తాగు నీటి సరఫరా, పార్కుల నిర్వహణ, నివాస గృహాల అద్దె వసూళ్లు అన్ని ఎన్నెస్పీ పరిధిలోనే ఉన్నాయి. మునిసిపాలిటీకి ఆదాయం లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. హిల్‌కాలనీలోని నెహ్రూ పార్కును ఎన్నెస్పీ అధికారులు రెండేళ్ల క్రింత మునిసిపాలిటీకి అప్పగించారు. కనీసం ఆ పార్కు గేటు తాళం కూడా తీయలేదు.



పచ్చదనం లేని పార్కు

నెహ్రూ పార్కు ఒక్కటే మా పరిధిలో ఉంది

సాగర్(నందికొండ) మునిసిపాలిటీలో హిల్‌కాలనీలో ఉన్న నెహ్రూ పార్కును మాత్రమే ఎన్నెస్పీ అధికారులు మునిసిపాలిటీకి అప్పగించారు. మిగిలిన అన్ని పార్కులు ఎన్నెస్పీ నిర్వహణలోనే ఉన్నాయి. నెహ్రూ పార్కు తాళం కూడా మా వద్ద లేదు.

- శ్రీను, నందికొండ మునిసిపల్ కమిషనర్

నేటి పరిస్థితి అధ్వానం..

ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో ఉన్న పార్కుల పరిస్థితి అధ్వానంగా మారింది. 2016 సంవత్సరంలో పుష్కరాల సమయంలో రూ.4కోట్లతో సాగర్‌లోని అన్ని పార్కులను సుందరీకరించాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. కాంట్రాక్టర్లు నామమాత్రంగా పనులుచేసి బిల్లులు డ్రా చేసుకున్నారు. ప్రస్తుతం పార్కుల్లో మచ్చుకైనా పచ్చగడ్డి కన్పించదు.

విద్యార్థులకు చేయూత అభినందనీయం



విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్న నాయకులు

నిడమనూరు, డిసెంబరు 10 (ఆంధ్ర జ్యోతి): ప్రభుత్వ వసతిగృహాల విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని కేజీబీవీ, ఆదర్శ వసతి గృహం విద్యార్థినులకు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సొంత ఖర్చులతో సమకూర్చిన దుప్పట్లు అందజేశారు. చలికాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో దుప్పట్లు సమకూర్చారన్నారు. వసతి గృహాల్లో వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగు విజయ్‌కుమార్, విశ్వనాధుల రమేష్, కోట్ల సైదులు, పోలే రవి, వెంకటరమణ పాల్గొన్నారు.

గుర్రంపోడు, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ వసతి గృహాల విద్యార్థులకు ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమకూర్చిన దుప్పట్లను కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీచేశారు. మండలంలోని కస్తూర్బా విద్యాలయం, మోడల్ స్కూల్, బీసీ హాస్టల్ పిట్టలగూడెంలోని మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులకు సుమారు 410 దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్, మాజీ ఎంపీపీ చెనమల్ల మాధవి జగదీశ్వర్‌రెడ్డి, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, రాధాకృష్ణ పంతులు, వడ్డెగోని యాదగిరిగౌడ్, ఎంఈవో నోముల యాదగిరి, మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ రాగిణి, మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఫారుఖ్ పాల్గొన్నారు.

సనాతన ధర్మం కోసం కృషిచేయాలి

చింతపల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మ పరిరక్షణ కోసం కృషిచేయాలని చింతపల్లి సాయిబాబ దేవస్థాన కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ్య అన్నారు. వెంకటేశ్వరనగర్‌కు చెందిన ఆధ్యాత్మిక గురువు దివంగత ఇడుకుల్ల ఎట్టయ్యపై గోవింద్‌గిరి రచించిన సీడీని మండలకేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేరళకు చెందిన సత్యనారాయణ, చందర్‌నాయర్, చెనమోని రాములు, చెట్లపల్లి హరిప్రసాద్, వెన్నం శేఖర్, ఇడుకుళ్ల రాంమోహన్, భారత్, మల్లోజు గణేష్, పాల్గొన్నారు.

నగదు అపహరణపై పోలీసుల విచారణ

దేవరకొండ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): దేవరకొండలో ఈ నెల 9న పత్తి వ్యాపారి మారేపాకల నిరంజన్ ద్విచక్ర వాహనం డిక్కీలో నుంచి రూ.3లక్షలు అపహరించిన సంఘటనపై దేవరకొండ సీఐ నర్సింహులు ఆధ్వర్యంలో మంగళవారం దర్యాప్తు చేపట్టారు. యూనియన్ బ్యాంక్ నుంచి రూ.3లక్షలు డ్రా చేసిన పత్తి రైతు మారేపాకల నిరంజన్ డబ్బులను ద్విచక్ర వాహనం డిక్కీలో పెట్టుకున్నాడు. అనంతరం ఓ కాంప్లెక్స్‌కు చేరుకొని ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి మెడికల్ షాపులో మందులను కొనుగోలు చేసేందుకు వెళ్లాడు. మందులు తీసుకొని వాహనం వద్దకు రాగా డిక్కీ సగం తెరుచుకొని ఉంది. అందులో ఉన్న రూ.3లక్షల నగదు కన్పించలేదు. చోరీ జరిగిందని ఆందోళనకు గురైన నిరంజన్ దేవరకొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దేవరకొండ సీఐ నర్సింహులు సంఘటనా స్థలానికి చేరుకొని సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని, నిందితులను త్వరలో పట్టుకుంటామని సీఐ తెలిపారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవనకుమార్ అన్నారు. మండలంలోని గొడుకొండ్లలో ఓ ప్రైవేట్ ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మంగళవారం ప్రారంభించారు. గామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగిరేకుల గోవర్ధన్, మాన భాస్కర్, గ్యార పోషయ్య, (బీఆర్ఎస్), వైద్యులు రమేష్, గణేష్, హుస్సేన్, ఇన్‌ఛార్జి శ్రీనివాస్ రెడ్డి, గ్యార ఓంకార్, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో మిర్యాలగూడ పట్టణంలోని అపోల్ రీచ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు వంద మంది రోగులకు వివిధ రకాల పరీక్షలు చేసి మందులు అందజేశారు. మెడికల్‌క్యాంప్ ఇన్‌చార్జి హరీష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు మధులత, వైష్ణవి, రవి, మార్కెటింగ్ రిలేషన్స్ శ్రీనివాస్, మహేష్, సైదులు, నరేష్ పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఎంఈవో

మిర్యాలగూడ టౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని ఎంఈవో లావూరి బాలు అన్నారు. పట్టణంలోని సెంటిమెరీ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయులు అనుమతి లేకుండా విధులకు డుమ్మా కొడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. మిడ్ డే మీల్స్ పథకం సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, ధర్మానాయక్, శ్రీనివాసరావు, శిరీష, మంగళ, గణేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

అందుగుల ముత్యాలు మృతి బాధాకరం

కొండమల్లేపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై నల్లగొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందిన అందుగుల ముత్యాలు భౌతిక కాయానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో మార్కెట్ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, ఎంఏ. సిరాజ్‌ఖాన్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఎంఏ. కైసర్‌ఖాన్, లాలునాయక్, అందుగుల లింగయ్య, వస్కుల బక్కులు, మంగ్యానాయక్, కోట్ల జగదీశ్, రవినాయక్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అది.. ముమ్మాటికీ కాంగ్రెస్ తల్లి విగ్రహమే

హాలియా, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లిది కాదని అది ముమ్మాటికీ కాంగ్రెస్ తల్లి విగ్రహమేనని సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు హాలియాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారితే తలరాతలు మారాలి కానీ తల్లులు కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అస్తిత్వంపై దాడి చేస్తోందన్నారు. స్వాంతంత్ర్య పోరాటంతో భారత మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని, అదే విధంగా తెలంగాణ ఉద్యమ సమయంలోనే తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. తెలంగాణ తల్లిలో బతుకమ్మను మాయం చేయడం అంటే తెలంగాణ అస్తిత్వాన్ని మాయం చేయడమేనని విమర్శించారు. కార్యక్రమంలో ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్‌నాయక్, నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, జటావత్ రవినాయక్, వడ్డే సతీష్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, కామెర్ల జానయ్య, సురభి రాంబాబు, చాపల సైదులు, సైదాచారి, మండలి చినలింగయ్య మెండే సైదులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తెలంగాణ తల్లికి మారుగా కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో తెలంగాణతల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ నేతలు పాలాభిషేకం చేశారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జాతి అస్థిత్వ హనానికి పాల్పడుతోందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు యడవెల్లి శ్రీనివాసరెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, హతీరాం నాయక్, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదులు, పిన్నబోయిన శ్రీనివాస్, ఇలియాస్ ఖాన్, చౌగాని బిక్షం, దుర్గాప్రసాద్, పెండ్యాల పద్మ, కోదాటి రమా, లక్ష్మీనారాయణ, కోల రామస్వామి, యర్రమళ్ల దినేష్, బాల శ్రీనివాస్ నాయుడు, తిరందాసు విష్ణు, దయాకర్‌రెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



హాలియాలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే భగత్

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు తగదు



ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి(సాగర్), డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే భగత్ అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ అన్నారు. మండలానికి ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయడాన్ని హర్షిస్తూ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. వందల కోట్ల వ్యయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడాన్ని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే భగత్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. ఏడాది కాలంలోనే అల్వాల ఎక్స్‌రోడ్డు నుంచి తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రం మీదుగా ముకుందాపురం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.70కోట్లు, నెల్లికల్ ఎక్స్‌రోడ్డు నుంచి నడిగడ్డ వరకు రోడ్ల నిర్మాణానికి రూ.90కోట్లు, అదేవిధంగా తండాల నుంచి మండల కేంద్రాలకు చేరే విధంగా లింక్‌రోడ్ల కోసం సుమారు ఐదు రోడ్లకు రూ.13కోట్లతో నిర్మించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, మెరావత్ మునినాయక్, హరినాయక్, పగడాల సైదులు, ఆంగోతు శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు, పాండు నాయక్, పిట్టల కృష్ణ, శ్రీరామ్, షేక్ సుభాని, రాజు, గోపి, భిక్షం పాల్గొన్నారు.

అధికారం దక్కినప్పుడే సాయన్నకు నివాళి

మిర్యాలగూడ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే పండుగ సాయన్నకు ఘనమైన నివాళి ఇచ్చినవారమౌతామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. పండుగ సాయన్న 134వ వర్ధంతి సందర్భంగా మంగళవారం బీసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం నిరంకుశ పాలకులు శిస్తుల పేరుతో వేధిస్తూ, వెట్టిచాకిరీతో హింసిస్తూ ప్రజల ధన, మాన ప్రాణాలను హరిస్తుంటే సహించలేని సాయన్న నైజాం నవాబులకు ఎదురుతిరిగి బడుగులకు అండగా పోరాడారన్నారు. దేశ్‌ముఖ్‌లకు, భూస్వాములకు ఇది కంటగింపుగా మారిందన్నారు. తమ పెత్తనాలకు అడ్డొస్తున్న సాయన్న గుట్టుమట్లు తెలుసుకొని నైజాం రజాకారుల చేత చంపించారని అన్నారు. సాయన్న పోరాట పటిమ, బడుగు వర్గాల వారికి ఆయన చేసిన కృషి మరువరాదన్నారు. ఆయన స్ఫూర్తితో బడుగు బలహీనవర్గాలు ఏకమై రాజ్యాధికారం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరావు, మహేశ్, ఎర్రబెల్లి దుర్గయ్య, ఊరుబండి శ్రీనివాస్, శేఖర్, సత్యప్రకాశ్, శరత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి : సాదినేని

మిర్యాలగూడ టౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సాదినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణ బూత్ కమిటీ అధ్యక్షుల నియామకం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ 71వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా పంగ శ్రీనివాస్, 72వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా కీసరి శంకర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, బంటు సైదులు, సజ్జల నాగిరెడ్డి, బండారు ప్రసాద్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, వేణు, అజయ్ పాల్గొన్నారు.

‘కోర్టు పరిధిలో ఉన్నా రిజిస్ట్రేషన్ చేశారు’

కొండమల్లేపల్లి, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): కోర్టు పరిధిలో ఉన్న భూమిని కొండమల్లేపల్లి తహసీల్దార్ మరొకరి పేరిట రిజిస్ట్రేషన్ చేసినట్లు మండ లంలోని చెన్నారం గ్రామానికి చెందిన దివ్యంగుడు బొడ్డు రామకృష్ణ ఆరోపిం చాడు. చెన్నారం గ్రామంలోని సర్వే నెం. 76లో మూడు ఎకరాల 20 గుంటల భూమి తన తాత నుంచి వంశపారంపర్యంగా చెందాల్సిన వ్యవసాయ భూమిని తనకు తెలియకుండా బండారు పార్వతమ్మ అనే మహిళ అక్రమ ంగా పట్టా చేయించుకుందని తెలిపాడు. దీనిపై కోర్టును ఆశ్రయించినట్లు రామకృష్ణ పేర్కొన్నాడు. ఈ నెల 16న కోర్టు వాయిదా ఉన్నప్పటికీ తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ ఈనెల 3వ తేదీన పార్వతమ్మ తన ఇద్దరు మనవల పేరిట ఒక్కొక్కరికి ఒక ఎకరం 30గుంటల చొప్పున రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలి పాడు. తాను తహసీల్దార్‌ను సంప్రదించి దరఖాస్తు చేసినా రిజిస్ట్రేషన్ నిలిపివేయలేదని పేర్కొన్నాడు.

నిబంధనల మేరకే రిజిస్ట్రేషన్ చేశాం

నిబంధనల మేరకే రిజిస్ట్రేషన్ చేశాం. కోర్టు పరిధిలో ఉంటే స్లాట్ బుక్ చేసుకోవడం వీలుపడదని, ఇక్కడ స్లాట్ బుక్ కావడంతోనే భూమిని రిజిస్ట్రేషన్ చేశాం. అవగాహన లేమితో సదరు వ్యక్తి ఆరోపణ చేయడం సరికాదు.

అన్వర్ హుస్సేన్, తహసీల్దార్, కొండమల్లేపల్లి.

లోక్‌అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

తిరుమలగిరి(సాగర్), డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): ఈనెల 14న నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వీరశేఖర్ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం జరిగిన సమా వేశంలో మాట్లాడారు. రాజీ పడదగిన కేసులు, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఇరువర్గాల వారు సామరస్యంగా రాజీపడి కేసుల నుంచి బయటపడవచ్చని సూచించారు.

రాజీ మార్గమే రాచ మార్గం

నాగార్జునసాగర్, (ఆంధ్రజ్యోతి): రాజీ మార్గమే రాచమార్గమని సాగర్ ఎస్ఐ సంపత్ అన్నారు. సాగర్ పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం కోసం ఈ నెల 14వ తేదీన నిడమనూరు కోర్టు పరిధిలో మోగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కక్షి దారులు పాల్గొనాలని కోరారు.

హాలియా, (ఆంధ్రజ్యోతి): జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని హాలియా ఎస్ఐ. సతీష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ లోకాదలత్ ఉన్నందున మీయొక్క కేసులలో ఇరువర్గాలు రాజీ చేసుకొని పరిష్కారం చేసుకునే అవకావం కోర్టు కల్పించిందని తెలిపారు.

చింతపల్లి, (ఆంధ్రజ్యోతి): దేవరకొండలో ఈ నెల 14న జాతీయ మెగా ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ యాదయ్య మంగళవారం తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జాతీయ మెగా లోక్ ఆదాలత్‌కు హాజరై రాజీపడటం వల్ల కేసులకు ఉపశమనం కలిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

పాఠశాలల్లో పరిశుభ్రత వాతావరణం కల్పించాలి

మిర్యాలగూడ టౌన్, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో పరిశుభ్రత వాతావరణం కల్పించాలని మునిసిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ కోరారు. పట్టణంలోని బకాల్‌వాడీ ప్రభుత్వ పాఠశాల, జెడ్పీహెచ్ఎస్, ఎన్నెస్పీ క్యాంపు స్కూల్‌లను మంగళవారం సందర్శించారు. ఆయా విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం, తాగునీటి సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో అధికారులు వెంకటరమణ, జాఫర్ పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల అరెస్టు అప్రజాస్వామికం

వేములపల్లి, డిసెంబరు 10 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపేందుకు వెళ్లకుండా ఆశాకార్యకర్తలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని అన్నారు. ముందస్తుగా అరెస్టయిన కార్యకర్తలను మంగళవారం పోలీస్‌స్టేషన్ వద్ద కలిసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నిత్యం పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తలపై ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహ రించడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు ప్రేమలత, ఝాన్సీ, రేణుక, నాగమ్మ, కౌసల్య, దేవకమ్మ, సీపీఎం నాయకులు వడ్డెగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులపల్లి, (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీకి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.18వేల వేతనం చెల్లించాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్, హెల్త్, ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో సుజాత, జయమ్మ, మంగమ్మ, చంద్రకళ, గిరిజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లిలో మాట్లాడుతున్న మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధని

రైతులు పంట కొయ్యలు కాల్చొద్దు : జేడీఏ

దామరచర్ల, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): పంటకాలం పూర్తయ్యాక రైతులు పంట కొయ్యలు కాల్చొద్దని జేడీఏ శ్రవణ్‌కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో మంగళవారం పంట పొలాలను పరిశీలించారు. పంట కొయ్యలను కాల్చడం ద్వారా భూమిలో ఉండే ఉపయోగకర సూక్ష్మజీవులు, మిత్ర పురుగులు, వానపాములు చనిపోతాయని, అనేక స్థూల సూక్ష్మ పోషకాలు నశిస్తాయన్నారు. వరికొయ్యలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నడం ద్వారా భూమికి అనేక పోషకాలు మొక్కలకు అందుబాటులోకి వస్తాయని, తద్వారా నేల కాలుష్యం, వాయు కాలుష్యం తగ్గి ఆరోగ్యకరమైన పంటలు పండతాయయన్నారు. అనంతరం మండలంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల ఈ-పాస్ మిషన్ ద్వారానే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సైదులు, రైతులు రాజేష్‌రెడ్డి, నాగిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జేడీఏ శ్రవణ్‌కుమార్

న్యాయస్థానాల ద్వారా పౌరహక్కుల రక్షణ



దేవరకొండలో ర్యాలీని ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి అనిత

దేవరకొండ, డిసెంబరు 10(ఆంధ్రజ్యోతి): న్యాయస్థానాల ద్వారా పౌరహక్కుల రక్షణ అని దేవరకొండ మున్సిఫ్ కోర్టు నుంచి సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత, జూనియర్ సివిల్ జడ్జి పి.రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి హరీష్‌బాబు, సెకండ్‌క్లాస్ జడ్జి పి. చెన్నయ్య అన్నారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం దేవరకొండలోని మీనాక్షి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దేవరకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు నెమికంటి గౌరిశంకర్, రమాశంకర్, ముస్తాక్, వనం జగదీశ్వర్, కృష్ణ, సురేష్ పాల్గొన్నారు.